ONE click
ePaper
www.shanmukhavelugu.com

షణ్ముఖ
SHANMUKHAVELUGU
వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక

RNI : APTEL / 2023 / 89152

Good for Health
Best for Readers
PL.NO.IR/RNP/SV/26/2026

సంపుటి : 03 సంచిక : 260
శుక్రవారం 16 అక్టోబర్ 2026 పేజీలు 8 వెల : రూ.3
Printed by Ongole. Published From Ongle, Nellore, Guntur, Markapur, Bapatla.

సంక్షేమం నుంచి స్వావలంబన దిశగా..

ఇదే మా విధానం: సీఎం చంద్రబాబు



- విజయవాడలో జాతీయ సరస్ మేళాను ప్రారంభించిన రాష్ట్రపతి ముర్ము, సీఎం చంద్రబాబు
- గ్రామీణ మహిళల ఉత్పత్తుల కోసం 'స్వయం ఏపీ' బ్రాండ్ ఆవిష్కరణ
- మహిళలను సంపద సృష్టికర్తలుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమన్న చంద్రబాబు
- రాబోయే ఐదేళ్లలో మరో 5 లక్షల మంది మహిళా పారిశ్రామికవేత్తల తయారీకి ప్రణాళిక
- ప్రతి గ్రామాన్ని ఉపాధి కేంద్రంగా మార్చడమే ధ్యేయమని స్పష్టీకరణ

(షణ్ముఖ వెలుగు, అమరావతి,అక్టోబర్ 15)
మహిళలను కేవలం సంక్షేమ పథకాల లబ్ధిదారులుగా పరిమితం చేయకుండా, వారిని అభివృద్ధి పథంలో నడిపిస్తూ ఆర్థిక స్వావలంబన దిశగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ ప్రధాన విధానమని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. మహిళలు ఉద్యోగాలు అడిగే స్థాయి నుంచి ఉద్యోగాలు కల్పించే స్థాయికి ఎదగాలని, సంపద సృష్టికర్తలుగా మారాలని ఆయన ఆకాంక్షించారు. ఈ లక్ష్య సాధనలో భాగంగా, గ్రామీణ మహిళల నైపుణ్యాలకు, ఉత్పత్తులకు జాతీయ స్థాయిలో వేదిక కల్పిస్తున్న జాతీయ సరస్ మేళా-2026ను విజయవాడలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో కలిసి ఆయన గురువారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. గ్రామీణ మహిళలు తయారుచేసే ఉత్పత్తులకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకువచ్చేందుకు 'స్వయం ఏపీ' బ్రాండ్‌ను అందుబాటులోకి తెచ్చినట్లు ప్రకటించారు. ▶మిగతా 2లో

వైసీపీకి ఇష్టం లేని మాట ఏకగ్రీవం !



(షణ్ముఖ వెలుగు, అమరావతి,అక్టోబర్ 15)
అవును. ఏపీలో ప్రతిపక్షంలో ఉన్న వైసీపీ ఏకగ్రీవం అసలే వద్దు అంటోంది. ఆ మాట ఎక్కడ ఏ కోశానా ఏ మారు మూల పంచాయతీ వార్డు మెంబర్ ఎన్నికల్లో సైతం వినిపించకూడదు అని గట్టి పట్టుదలతో ఉంది. ఏం చేస్తారో తెలియదు, ఎలాంటి వ్యూహాలు పన్నుతారో కూడా తెలియదు, వైసీపీ అభ్యర్థులు అన్ని చోట్లా పోటీ చేసి తీరాల్సిందే అంటూ వైసీపీ అధినాయకత్వం పార్టీ నేతలకు పూర్తి స్థాయిలో ఆదేశాలు జారీ చేసింది. డూ ఆర్ డై అన్న తీరున స్థానిక సంస్థల ఎన్నికల్లో పోరాడాలని సూచించింది. స్థానిక ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ జారీ అయిన నేపథ్యంలో వైసీపీ పూర్తి స్థాయిలో అప్రమత్తం అయింది ▶2లో

విచ్ఛిన్నకర శక్తులతో జగన్ చేతులు కలిపారు: పీవీఎన్ మాధవ్



(షణ్ముఖ వెలుగు, అమరావతి,అక్టోబర్ 15)
కేసులు ఎదుర్కొంటున్న జగన్‌తో చేతులు కలపడం ద్వారా కాక్రోచ్ జనతా పార్టీ (జజ్రో) అజెండా ఏంటో స్పష్టమైందని భాజపా ఏపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ ఎద్దేవా చేశారు. "నాడు ఆలయాల ఆస్తుల ఆక్రమణ, మత మార్పిడులను జగన్ ప్రోత్సహించారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను అస్తవ్యస్తం చేశారు. నేడు రాజకీయ లబ్ధి కోసం దేశ విచ్ఛిన్నకర శక్తులతో చేతులు కలిపారు. వైకాపా పాలనలో ఎదురైన ఇబ్బందులను రాష్ట్ర ప్రజలు మర్చిపోలేదు. ప్రజాస్వామ్యం పేరుతో దేశంలో అస్థిరత, విధ్వంసం సృష్టించేందుకు ప్రయత్నిస్తున్న శక్తులతో కలిసి జగన్ సాగిస్తున్న రాజకీయ ప్రయత్నాలను వారు నిశితంగా గమనిస్తున్నారు. తగిన సమయంలో ప్రజాస్వామ్యబద్ధంగా తమ తీర్పును వెల్లడిస్తారు" అని పేర్కొన్నారు. సీజేపీకి మద్దతుగా జగన్ చేసిన పోస్టు.. దానికి సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే ధన్యవాదాలు తెలపడం ఏపీ రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది.

ఢిల్లీలో సీజేపీ నిరసన.. అడ్డుకోలేమన్న హైకోర్టు



ఎన్నికల అవకతవకల ఆరోపణలపై
సీజేపీ నిరసనకు ఢిల్లీ హైకోర్టు అనుమతి
కన్నాట్ ప్లేస్‌లో ఆందోళనను నిలువరించాలన్న పిటిషన్‌ను కొట్టివేసిన ధర్మాసనం
సీజేపీ ఆందోళనలో పాల్గొననున్న ఆమ్ ఆద్మీ పార్టీ
ఇండియా కూటమి సైతం ఇదే అంశంపై పోరాటం

(షణ్ముఖ వెలుగు, అమరావతి,అక్టోబర్ 15)
ఎన్నికల అక్రమాల ఆరోపణలపై కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) తలపెట్టిన నిరసనకు ఢిల్లీ హైకోర్టు ▶2లో

అబ్దుల్ కలాం జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకం: చంద్రబాబు



(షణ్ముఖ వెలుగు, అమరావతి,అక్టోబర్ 15)
దేశ అణు, సాంకేతిక రంగాలకు సరికొత్త దిశానిర్దేశం చేసిన దార్శనికుడు.. కోట్లాది మందికి స్ఫూర్తినిచ్చిన మహనీయుడు అబ్దుల్ కలాం అని ముఖ్యమంత్రి చంద్రబాబు కొనియాడారు. మాజీ రాష్ట్రపతి, భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా ఆయన సేవలను స్మరించుకున్నారు. అరుదైన వ్యక్తిత్వం, మానవతా దృక్పథం కలిగిన కలాం దేశానికి, సమాజానికి చేసిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు. ఆయన జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని చంద్రబాబు అన్నారు. "అబ్దుల్ కలాం అంటే ఒక స్ఫూర్తి శిఖరం. అరుదైన వ్యక్తిత్వం ఆయన సొంతం. దేశ అణు, సాంకేతిక రంగాలకు సరికొత్త మార్గనిర్దేశనం చేసిన దార్శనికుడు, మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం. ఆయన జయంతి సందర్భంగా ఆ మానవతావాది దేశ, సమాజ సేవలను స్మరించుకుందాం"అని 'ఎక్స్'లో పోస్టు చేశారు.
"రామేశ్వరంలోని ఒక నిరాడంబర కుటుంబం నుంచి వచ్చిన అబ్దుల్ కలాం.. దేశంలో గొప్ప శాస్త్రవేత్తగా, ప్రజల ఆరాధ్య రాష్ట్రపతిగా నిలిచారు. దేశ శాస్త్రీయ సామర్థ్యాలను ▶2లో

పరిశ్రమల అవసరాలకు శిక్షణ.. ఉపాధికి చేయూత

(షణ్ముఖ వెలుగు, అమరావతి,అక్టోబర్ 15)
రాష్ట్ర యువతకు ఉద్యోగావకాశాలు కల్పించేలా నైపుణ్యాలు పెంపొందించడమే తమ ప్రాధాన్యమని విద్య, ఐటీ శాఖల మంత్రి లోకేశ్ ఓ ప్రకటనలో తెలిపారు. అనకాపల్లి జిల్లా నక్కపల్లిలో సమీకృత నైపుణ్య, సామాజిక అభివృద్ధి కేంద్రం ఏర్పాటుకు రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఆర్సెలార్ మిత్తల్ నిప్పన్ స్టీల్ ఇండియా(ఏఎంఎన్ఎస్) ప్రైవేటు లిమిటెడ్ మధ్య కుదిరిన ఒప్పందంపై ఆయన స్పందించారు. ఈ కేంద్రం పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా నైపుణ్య శిక్షణ, జీవనోపాధికి చేయూతని అందిస్తుందన్నారు. మత్స్యకారులు, రైతుల జీవనోపాధిని బలోపేతం చేస్తూనే స్థానిక యువత, మహిళలకు కొత్త అవకాశాలు సృష్టిస్తుందని వెల్లడించారు.




రాష్ట్రపతి డిజిటల్ పేమెంట్.. సరస్ మేళాలో ద్రౌపది ముర్ము స్పెషల్ అట్రాక్షన్



(షణ్ముఖ వెలుగు, అమరావతి,అక్టోబర్ 15)
సామాన్యుల నుంచి సంపన్నుల వరకు.. చిల్లర వ్యాపారి నుంచి పెద్ద పెద్ద మాల్స్ వరకు.. నేడు దేశంలో ఎక్కడ చూసినా 'యూపీఐ పేమెంట్లు' సర్వసాధారణమైపోయాయి. రూపాయి బిళ్ల అవసరం లేకుండా కేవలం ఒకే ఒక్క క్యూఆర్ కోడ్ స్కాన్ తో క్షణాల్లో చెల్లింపులు చేసే సాంకేతికత ప్రతి ఒక్కరి దైనందిన జీవితంలో భాగమైంది. డిజిటల్ విప్లవంలో దేశ ప్రథమ పౌరురాలే స్వయంగా భాగస్వామ్యం కావడం విశేష ఆకర్షణగా నిలిచింది. విజయవాడలో జరుగుతున్న 'సరస్ మేళా'ను సందర్శించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, అక్కడ ఒక స్టాల్‌లో చీర కొనుగోలు చేసి, తన మొబైల్ ద్వారా యూపీఐ పద్ధతిలో నగదు చెల్లించి అందరినీ ఆశ్చర్యపరిచారు. విజయవాడ వేదికగా జరుగుతున్న జాతీయ సరస్ మేళా ప్రదర్శనకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము విచ్చేశారు. ఈ సందర్భంగా మహిళా స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు చేసిన వివిధ స్టాల్స్‌ను ఆమె ఆసక్తిగా పరిశీలించారు. అక్కడి హస్తకళలు, ▶2లో

సైనిక రహస్యాలు లీక్ చేసేవారిని కాల్చి చంపాలన్న ట్రంప్



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,అక్టోబర్ 15)
అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన వ్యాఖ్యలు చేశారు. సైనిక రహస్యాలను బయటపెట్టే వారిని కాల్చి చంపాలని అన్నారు. ఇరాన్‌పై దాడికి సంబంధించిన కీలక సమాచారం మీడియాకు లీక్ కావడంతో సైనిక చర్య సమయాన్ని మార్చాల్సి వచ్చిందని వెల్లడించారు. ఇలాంటి వారికి జీవితాంతం జైలు శిక్ష విధించాలని కూడా వ్యాఖ్యానించారు.
అరిజోనా రాష్ట్రంలోని బుల్‌హెడ్ సిటీలో ఎన్నికల ప్రచార సభలో ట్రంప్ ▶2లో

వైసీపీకి ఇష్టం లేని మాట ఏకగ్రీవం !

అని అంటున్నారు. దాంతో ఏకగ్రీవాలు లేకుండా ప్రతీ చోటా వైసీపీ జెండా ఎగిరి తీరాల్సిందే అని స్పష్టమైన నిర్ణయాన్ని ప్రకటించింది అని అంటున్నారు.

పార్టీ అండగా : పార్టీ నాయకులకు అభ్యర్థులకు ఈ విషయంలో వైసీపీ హైకమాండ్ పూర్తి స్థాయిలో అండగా ఉంటుందని కూడా భరోసా ఇచ్చింది. మొత్తం స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ పూర్తి అయ్యేంతవరకూ పార్టీ నేతలు అంతా అలెర్ట్ గా ఉండాలని వైసీపీ అధినాయకత్వం సూచించింది. నామినేషన్ల ఘట్టం నుంచి పోలింగ్ వరకూ అలాగే కౌంటింగ్ దాకా పార్టీ నాయకులు అంతా వేయి కళ్లతో పరిశీలించాలని సూచించింది. పార్టీ నాయకులు కూడా అభ్యర్థులకు మద్దతుగా ఉంటూ పార్టీ విజయావకాశాలను పూర్తి స్థాయిలో పెంచాలని కోరింది. అలాగే అభ్యర్థులకు దిశా నిర్దేశం చేస్తూ వారిలో ఆత్మ స్థైర్యం నిండుగా ఉండేలా చర్యలు తీసుకోవాలని వైసీపీ అధినేత జగన్ కోరారు.

సమయం తక్కువగానే : ఎన్నికల షెడ్యూల్ ని చూసిన వైసీపీ హైకమాండ్ సమయం తక్కువగా ఉందని అభిప్రాయపడుతోంది. దీని వల్ల వ్యూహాత్మకంగా అంతా వ్యవహరించాలని జగన్ కోరారు. అభ్యర్థుల ఎంపిక దగ్గర నుంచి, డాక్యుమెంటేషన్, నామినేషన్లు, ప్రచార సన్నాహాలు అన్నీ కూడా పూర్తి కో ఆర్డినేషన్ తో ఏకకాలంలో జరగాలని ఆయన అన్నారు. రాబోయే 15 నుంచి 20 రోజుల పాటు పరిశీలకులు నిరంతరం అభ్యర్థులకు అందుబాటులో ఉండి సమన్వయంతో పనిచేసి సమస్యలను పరిష్కరించాలని కోరారు. అలాగే అభ్యర్థులను న్యాయ, మీడియా, డిజిటల్, సంస్థాగత బృందాలతో అనుసంధానించాలని అన్నారు. అభ్యర్థులు కుల ధృవీకరణ పత్రాలు, బకాయిలు లేని ధృవీకరణ పత్రాలు ఇతర తప్పనిసరి పత్రాల కోసం వెంటనే దరఖాస్తు చేసుకోవాలని దిశా నిర్దేశం చేశారు. ఒకవేళ ఏవైనా జాప్యాలు జరిగితే అవసరమైన చోట న్యాయపరమైన జోక్యం కోసం కేంద్ర కార్యాలయానికి నివేదించాలని జగన్ సూచించారు.

త్వరగా నామినేషన్లు దాఖలు :ఇక సమయం చాలా తక్కువగా ఉంది కాబట్టి చివరి నిముషం వరకూ ఆగకుండా వైసీపీ అభ్యర్థులు త్వరగా నామినేషన్లు దాఖలు చేయాలని జగన్ కోరారు. ఇక ఏవైనా ఆటంకాలు, పోలీసుల జోక్యం లేదా పరిపాలనాపరమైన అవకతవకలను వీడియో సాక్ష్యాల ద్వారా నమోదు చేయాలని సూచించారు. వైసీపీకి చెందిన ఎన్నికల పరిశీలకులు ప్రచార కార్యకలాపాలు, పోలింగ్ కేంద్రాల ఏర్పాట్లు, సీసీటీవీ కవరేజ్, కౌంటింగ్ కేంద్రాలు ఇతర ఎన్నికల సంబంధిత ఏర్పాట్లను కూడా పర్యవేక్షించాలని అన్నారు. క్షేత్రస్థాయి బృందాలను పార్లమెంట్ పరిశీలకులు, ప్రాంతీయ సమన్వయకర్తలు, జిల్లా అధ్యక్షులు కేంద్ర కార్యాలయంతో అనుసంధానించే రోజువారీ నివేదన యంత్రాంగం పార్టీకి ఉంటుందని చెప్పారు. ఇక స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ అంతటా పరిశీలకుల క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ సమస్యల పరిష్కారం, సమన్వయంతో పాటు అభ్యర్థులకు అందించే మద్దతు ఆధారంగా వారిని అంచనా వేస్తామని జగన్ చెప్పుకొచ్చారు.

పట్టుదలగానే :వైసీపీ విషయానికి వస్తే ఆనాడు అంటే 2021లో ఏకగ్రీవాలు చేయాల్సిందే అన్న వైఖరిని ప్రదర్శించింది అని గుర్తు చేస్తున్నారు. ఇపుడు మాత్రం అసలు ఏకగ్రీవం అన్న పదం వినిపించకూడదని స్పష్టమైన ఆదేశాలు జారీ చేస్తున్నారు. పోటీకి దిగాల్సిందే సత్తా చూపించాల్సిందే అని అంటోంది. మరి వైసీపీ అధినాయకత్వం వేడి ఒత్తిడి దిగువ స్థాయి క్యాడర్ ఏ మేరకు ఒంటబట్టించుకుంటుంది. గ్రౌండ్ లో ఏ మేరకు ఫైట్ ఇస్తుంది అన్నది రానున్న రోజులలో తెలియనుంది.

అబ్దుల్ కలాం జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకం: చంద్రబాబు

బలోపేతం చేయడంతోపాటు అభివృద్ధి ఆకాంక్షలను ముందుకు తీసుకెళ్లేందుకు తన జీవితాన్ని అంకితం చేశారు. శాస్త్రీయ దృక్పథం, ఆత్మనిర్భరత, నిరంతర అభ్యసనం, దేశ ప్రగతి పట్ల నిబద్ధతను పాటిస్తూ ఆయన ఆశయాలను కొనసాగిద్దాం" – పవన్ కల్యాణ్, ఉపముఖ్యమంత్రి "కలలు కనడమే కాదు.. వాటిని సాకారం చేసుకునే దిశగా యువతను నడిపించిన మహనీయుడు అబ్దుల్ కలాం. రాష్ట్రపతిగా దేశానికి విశేష సేవలందించిన కలాం.. తన ప్రసంగాలతో కోట్లాది మందిలో స్ఫూర్తి నింపారు. ఆయన జీవితం, ఆలోచనలు నేటి తరానికి ఆదర్శం. కలాం జయంతి సందర్భంగా దేశానికి ఆయన అందించిన సేవలను స్మరించుకోవాలి" – మంత్రి నారా లోకేశ్

ఢిల్లీలో సీజేపీ నిరసన.. అడ్డుకోలేమన్న హైకోర్టు

ఓ వీధి వ్యాపారి హైకోర్టును ఆశ్రయించారు. కన్నాట్ ప్లేస్ నిరసనలకు వేదిక కాదని, ఈ ఆందోళనను నిలిపివేయాలని ఆయన తరపు న్యాయవాది వాదించారు. అయితే, సీజేపీ కార్యకలాపాలను నియంత్రించేందుకు ఇప్పటికే తగిన చర్యలు తీసుకున్నామని అదనపు సొలిసిటర్ జనరల్ చేతన్ శర్మ కోర్టుకు విన్నవించారు. ఈ వాదనలు విన్న తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ నితిన్ వాసుదేవ్ సాంబ్రే, జస్టిస్ సంజయ్ శర్మలతో కూడిన ధర్మాసనం, నిరసనను నిలిపివేయడానికి నిరాకరించింది.మరోవైపు, సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే గురువారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ, ఎన్నికల అక్రమాలపై

మొదటిపేజీ తరువాయి

గళమెత్తుతున్న విద్యార్థులు, యువతను పోలీసులు ఈడ్చిపారేస్తున్నారని ఆరోపించారు. వారికి మద్దతుగా వచ్చిన రాహుల్ గాంధీ, మమతా బెనర్జీ, అరవింద్ కేజ్రీవాల్ వంటి ప్రతిపక్ష నేతలను సైతం నిర్బంధించారని విమర్శించారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌ను ప్రధాని మోదీ వెనకేసుకొస్తున్నారని ఆయన ఆరోపించారు. సీజేపీ పిలుపునిచ్చిన ఈ నిరసనలో తాము కూడా పాల్గొంటామని ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ప్రకటించింది. నిరసనకారులు జాతీయ జెండాలతో తరలిరావాలని దీప్కే పిలుపునిచ్చారు.ఇదే సమయంలో, ఓటర్ల జాబితా సవరణకు సంబంధించి కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ, ఇతర ఇండియా కూటమి నేతలు దాఖలు చేసిన పిటిషన్లపై సుప్రీంకోర్టు స్పందిస్తూ ఎన్నికల సంఘానికి, కమిషనర్లకు నోటీసులు జారీ చేసింది. అక్టోబర్ 12న ఇండియా కూటమి నేతలు సుప్రీంకోర్టు ప్రాంగణంలో మార్చ్ నిర్వహించడంపై దాఖలైన మరో పిటిషన్‌పైనా సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా "న్యాయవ్యవస్థను ఎవరూ బెదిరించలేరు" అని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆ నిరసన నాటి సీసీటీవీ ఫుటేజీని భద్రపరచాలని అధికారులను ఆదేశించారు.

సైనిక రహస్యాలు లీక్ చేసేవారిని కాల్చి చంపాలన్న ట్రంప్

ఈ వ్యాఖ్యలు చేశారు. ఇరాన్ అణు కేంద్రాలపై దాడికి ముందు అమెరికా బాంబర్లు బయలుదేరే, చేరుకునే సమయాలు మీడియాకు చేరాయని ఆరోపించారు. ఈ వివరాలు న్యూయార్క్ టైమ్స్, సీఎన్ఎన్‌లో వచ్చినట్లు పేర్కొన్నారు.

దాడి సమయం మార్చాల్సి వచ్చింది!

మిస్సోరీ నుంచి బీ-2 స్టెల్త్ బాంబర్లు బయలుదేరే సమయం బయటకు పొక్కడంతో ఆపరేషన్ ప్రమాదంలో పడిందని ట్రంప్ చెప్పారు. ఈ విషయంపై సీనియర్ సైనికాధికారులతో చర్చించినట్లు తెలిపారు. జనరల్ రజిన్ కేన్‌తో మాట్లాడిన తర్వాత దాడిని వాయిదా వేయాలని నిర్ణయించుకున్నట్లు వెల్లడించారు. అప్పటికే దాడికి సిద్ధమైన పైలట్లు ఈ నిర్ణయంతో నిరాశకు గురయ్యారని చెప్పారు.

రెండు రోజుల తర్వాత దాడి

తొలుత అనుకున్న దాడిని రెండు రోజుల తర్వాత నిర్వహించినట్లు ట్రంప్ తెలిపారు. మొదట లీకైన సమయానికే బాంబర్లను పంపామని, దీంతో ఇరాన్ సైన్యాన్ని ఆశ్చర్యానికి గురిచేయగలిగామని పేర్కొన్నారు. అమెరికా సైనిక చర్యను ఇరాన్ అణ్వాయుధాలు తయారు చేయకుండా అడ్డుకునే ప్రయత్నంలో భాగంగా అభివర్ణించారు.

అయితే, లీకేజీకి పాల్పడిన వ్యక్తి ఎవరనే విషయాన్ని ట్రంప్ వెల్లడించలేదు. ఆరోపణలకు మద్దతుగా ఆధారాలు చూపలేదు. ఈ వ్యవహారంలో విచారణ ద్వారా ఎవరినైనా గుర్తించారా? అన్నదానిపైనా స్పష్టత ఇవ్వలేదు.

గూఢచర్య చట్టం కింద చర్యలు

అమెరికాలో జాతీయ రక్షణకు సంబంధించిన సమాచారాన్ని అనధికారికంగా బయటపెట్టడంపై కఠిన చట్టాలున్నాయి. అందులో 'ఎస్పియోనేజ్ యాక్ట్' కీలకమైనది. ఈ చట్టం కింద రహస్య సమాచారాన్ని అక్రమంగా భద్రపరచడం, ఇతరులకు చేరవేయడం వంటి చర్యలపై కేసులు నమోదు చేయవచ్చు. ఈ నేపథ్యంలో సైనిక రహస్యాల లీకేజీపై ట్రంప్ చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

రాష్ట్రపతి డిజిటల్ పేమెంట్.. సరస్ మేళాలో ద్రౌపది ముర్ము స్పెషల్ అట్రాక్షన్

చేనేత వస్త్రాల ప్రత్యేకతలను అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలోనే ఒక స్టాల్‌లో తనకు నచ్చిన చీరను కొనుగోలు చేశారు. బిల్లు చెల్లించే సమయాన తన మొబైల్ ఫోన్ తీసి క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేశారు. యూపీఐ ద్వారా క్షణాల్లో చెల్లింపులు పూర్తి చేసి అందరికీ ఆదర్శంగా నిలిచారు.దేశ సర్వోన్నత పీఠంలో ఉన్న రాష్ట్రపతి స్వయంగా డిజిటల్ పేమెంట్ చేయడం డిజిటల్ ఇండియా సాధిస్తున్న విజయానికి నిలువెత్తు నిదర్శనంగా చెబుతున్నారు. నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, ఆర్బీఐ కలసి 2016 ఏప్రిల్ 11న యూపీఐ వ్యవస్థను ప్రారంభించాయి. కేవలం కొన్ని బ్యాంకులతో ప్రారంభమైన ఈ ప్లాట్‌ఫామ్ నేడు దేశ ఆర్థిక వ్యవస్థనే మార్చివేసిందని అంటున్నారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా జరిగే మొత్తం డిజిటల్ రియల్-టైమ్ లావాదేవీలలో దాదాపు 50% వాటా మన దేశానిదే కావడం విశేషంగా చెబుతున్నారు. ప్రతి నెలా వందల కోట్ల లావాదేవీలు యూపీఐ ద్వారా జరుగుతున్నాయి. చిన్న వ్యాపారులు, కూరగాయల అమ్మకందారుల నుంచి పెద్ద వ్యాపారాల వరకు ప్రతి లావాదేవీ డిజిటల్ రూపంలోనే సాగుతోంది.యూపీఐ సాంకేతికత ఇక్కడితో ఆగడం లేదు. రాబోయే రోజుల్లో ఇది మరింత సంచలనాత్మక మార్పులు తేనుందని చెబుతున్నారు. ఏఐ ఆధారిత వాయిస్ కమాండ్ల ద్వారా మాటలతోనే సులువుగా చెల్లింపులు చేసే సదుపాయం రాబోతోందని నిపుణులు చెబుతున్నారు. సింగపూర్, యూఏఈ, ఫ్రాన్స్, శ్రీలంక వంటి అనేక దేశాల్లో ఇప్పటికే యూపీఐ అందుబాటులోకి రాగా, భవిష్యత్తులో ప్రపంచమంతటా భారతీయులు కరెన్సీ మార్పిడి లేకుండా నేరుగా చెల్లింపులు చేయవచ్చు. అలాగే ఇంటర్నెట్ లేని మారుమూల ప్రాంతాల్లోనూ ఫీచర్ ఫోన్ల ద్వారా నేరుగా లావాదేవీలు జరిపేలా సాంకేతికత విస్తరిస్తోంది. విజయవాడ మేళాలో రాష్ట్రపతి డిజిటల్ చెల్లింపు చేయడం నుంచి గ్రామీణ మహిళలు క్యూఆర్ కోడ్ స్కానర్లు వాడడం వరకు.. భారత్ ఎంత వేగంగా డిజిటల్ వైపు అడుగులు వేస్తోందో స్పష్టమవుతోంది. ఆర్థిక పారదర్శకతకు, సులువైన జీవనానికి యూపీఐ వేసిన బాట భవిష్యత్తులో భారత్‌ను మరింత బలమైన డిజిటల్ ఆర్థిక వ్యవస్థగా మార్చుతుందని అంటున్నారు.

సంక్షేమం నుంచి స్వావలంబన దిశగా..

దసరా శరన్నవరాత్రుల వేళ ఇంద్రకీలాద్రి సాక్షిగా ఈ మేళా నిర్వహించడం నగరానికి మరింత శోభను తెచ్చిందన్నారు. మారుమూల గిరిజన ప్రాంతంలో జన్మించి, ఎన్నో సవాళ్లను అధిగమించి దేశ అత్యున్నత పదవిని అలంకరించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జీవితం ప్రతి ఆడబిడ్డకు స్ఫూర్తిదాయకమని కొనియాడారు.

గ్రామాలే ఉపాధి కేంద్రాలుగా..

రాష్ట్రంలో 1.10 కోట్ల మంది సభ్యులతో 11 లక్షల స్వయం సహాయక సంఘాలు (డ్వాక్రా) ఉన్నాయని, ఇవి ఏటా రూ.69 వేల కోట్ల టర్నోవర్ సాధిస్తున్నాయని చంద్రబాబు వివరించారు. నిన్నటి పొదుపు సంఘాలు నేడు వ్యాపార సంస్థలుగా రూపాంతరం చెందుతున్నాయని, భవిష్యత్తులో అంతర్జాతీయ బ్రాండ్లుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ మేళాలో దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి 650 స్వయం సహాయక సంఘాలు పాల్గొంటున్నాయని, ఇది కేవలం ప్రదర్శన కాదని, గ్రామీణ ఉత్పత్తులకు ఏడాది పొడవునా మార్కెటింగ్ అవకాశాలు కల్పించే దిశగా తొలి అడుగని పేర్కొన్నారు. తమ అనుభవాలను పంచుకుంటూ, కొత్త వ్యాపార అవకాశాలను అందిపుచ్చుకోవాలని మహిళలకు సూచించారు.

సాంకేతికతతో ప్రపంచ మార్కెట్‌కు..

'స్వయం ఏపీ' బ్రాండ్ ఉత్పత్తులను ఈ-కామర్స్, ఆన్‌లైన్ షాపింగ్ వేదికల ద్వారా ప్రపంచ మార్కెట్‌కు పరిచయం చేస్తామని చంద్రబాబు తెలిపారు. వాట్సప్, ఇన్‌స్టాగ్రామ్ వంటి సామాజిక మాధ్యమాలను వ్యాపార అభివృద్ధికి వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. మహిళల సామర్థ్యాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకున్నప్పుడే 'వికసిత్ భారత్' లక్ష్యం సాధ్యమవుతుందని అన్నారు. మహిళల భద్రత, ఆత్మగౌరవానికి ప్రాధాన్యమిస్తూనే, వారి ఆర్థిక ఎదుగుదలకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ప్రతి స్వయం సహాయక సంఘం ఒక ఆర్థిక శక్తిగా, ప్రతి మహిళ ఒక పారిశ్రామికవేత్తగా, ప్రతి గ్రామం ఒక ఉపాధి కేంద్రంగా ఎదగాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్, కేంద్ర మంత్రులు శివరాజ్ సింగ్ చౌహాన్, పెమ్మసాని చంద్రశేఖర్, రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర మంత్రులు కొండపల్లి శ్రీనివాస్, వంగలపూడి అనిత తదితరులు పాల్గొన్నారు.

ఢిల్లీలో సీజేపీ నిరసన.. అడ్డుకోలేమన్న హైకోర్టు

అనుమతించింది. అక్టోబర్ 16 (శుక్రవారం) ఢిల్లీ నడిబొడ్డున ఉన్న కన్నాట్ ప్లేస్ సెంట్రల్ పార్క్‌లో జరగనున్న ఈ ఆందోళనను నిలువరించాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌ను హైకోర్టు తోసిపుచ్చింది. నిరసనను చట్టప్రకారం నియంత్రించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని ఢిల్లీ పోలీసులు ఇచ్చిన హామీని కోర్టు నమోదు చేసుకుంది.

దసరా పండుగ సీజన్‌లో ఈ నిరసన వల్ల తమ వ్యాపారాలు దెబ్బతింటాయని, తద్వారా తీవ్రంగా నష్టపోతామని ఓ వీధి వ్యాపారి హైకోర్టును ఆశ్రయించారు. కన్నాట్ ప్లేస్ నిరసనలకు వేదిక కాదని, ఈ ఆందోళనను నిలిపివేయాలని ఆయన తరపు న్యాయవాది వాదించారు. అయితే, సీజేపీ కార్యకలాపాలను నియంత్రించేందుకు ఇప్పటికే తగిన చర్యలు తీసుకున్నామని అదనపు సొలిసిటర్ జనరల్ చేతన్ శర్మ కోర్టుకు విన్నవించారు. ఈ వాదనలు విన్న తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ నితిన్ వాసుదేవ్ సాంబ్రే, జస్టిస్ సంజయ్ శర్మలతో కూడిన ధర్మాసనం, నిరసనను నిలిపివేయడానికి నిరాకరించింది.

మరోవైపు, సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే గురువారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ, ఎన్నికల అక్రమాలపై గళమెత్తుతున్న విద్యార్థులు, యువతను పోలీసులు ఈడ్చిపారేస్తున్నారని ఆరోపించారు. వారికి మద్దతుగా వచ్చిన రాహుల్ గాంధీ, మమతా బెనర్జీ, అరవింద్ కేజ్రీవాల్ వంటి ప్రతిపక్ష నేతలను సైతం నిర్బంధించారని విమర్శించారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌ను ప్రధాని మోదీ వెనకేసుకొస్తున్నారని ఆయన ఆరోపించారు. సీజేపీ పిలుపునిచ్చిన ఈ నిరసనలో తాము కూడా పాల్గొంటామని ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ప్రకటించింది. నిరసనకారులు జాతీయ జెండాలతో తరలిరావాలని దీప్కే పిలుపునిచ్చారు.ఇదే సమయంలో, ఓటర్ల జాబితా సవరణకు సంబంధించి కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ, ఇతర ఇండియా కూటమి నేతలు దాఖలు చేసిన పిటిషన్లపై సుప్రీంకోర్టు స్పందిస్తూ ఎన్నికల సంఘానికి, కమిషనర్లకు నోటీసులు జారీ చేసింది. అక్టోబర్ 12న ఇండియా కూటమి నేతలు సుప్రీంకోర్టు ప్రాంగణంలో మార్చ్ నిర్వహించడంపై దాఖలైన మరో పిటిషన్‌పైనా సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా "న్యాయవ్యవస్థను ఎవరూ బెదిరించలేరు" అని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆ నిరసన నాటి సీసీటీవీ ఫుటేజీని భద్రపరచాలని అధికారులను ఆదేశించారు.

ఇంద్రకీలాద్రి పై కనకదుర్గమ్మను దర్శించుకున్న ఎమ్మెల్యే ఏలూరి కుటుంబ సమేతంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు



(షణ్ముఖ వెలుగు, విజయవాడ, అక్టోబర్ 15) విజయవాడ ఇంద్రకీలాద్రి పై కొలువైన శ్రీ కనకదుర్గమ్మవారిని పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు కుటుంబ సమేతంగా గురువారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు ఆయనకు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలోకి వెళ్లిన ఏలూరి కుటుంబం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించింది. ఆలయ అర్చకులు శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు జరిపి అమ్మవారి దర్శనం కల్పించారు. అనంతరం వేద పండితులు వేదాశీర్వచనం అందజేశారు. దేవస్థానం తరపున అమ్మవారి ప్రసాదాన్ని అందించారు. ఇంద్రకీలాద్రిపై ఆధ్యాత్మిక వాతావరణంలో అమ్మవారిని దర్శించుకుని ఏలూరి కుటుంబం భక్తిభావాన్ని చాటుకుంది.

మైదుకూరు బ్రహ్మంగారి మఠం అమ్మవారిశాలలో వైఎస్సార్‌సీపీ నేతల ప్రత్యేక పూజలు

వాసవీమాతను దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి, జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాథ్‌రెడ్డి, ఎమ్మెల్సీ రమేశ్ యాదవ్ ఆర్యవైశ్య సభ అధ్యక్షులు అయ్యపుశెట్టి సురేష్ బాబు ఆధ్వర్యంలో ఘనస్వాగతం, ప్రత్యేక దర్శన ఏర్పాట్లు





(షణ్ముఖ వెలుగు, బ్రహ్మంగారి మఠం, అక్టోబర్ 15)

పట్టణంలోని బ్రహ్మంగారి మఠం అమ్మవారి శాలలో జరుగుతున్న శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గురువారం వాసవీమాతను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు ముఖ్య నాయకులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మైదుకూరు మాజీ శాసనసభ్యులు శెట్టిపల్లె రఘురామిరెడ్డి, కడప జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోచంరెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి, ఎమ్మెల్సీ రమేశ్ యాదవ్ తదితరులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా బ్రహ్మంగారి మఠం ఆర్యవైశ్య సభ అధ్యక్షులు అయ్యపు వెంకట సురేష్ బాబు ఆధ్వర్యంలో సభ కమిటీ సభ్యులు నాయకులకు ఘనస్వాగతం పలికారు. పూర్ణకుంభంతో సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికి, అమ్మవారి దర్శనానికి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. అనంతరం వాసవీమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి, వేదోక్త సంప్రదాయాల నడుమ ఆశీర్వచనాలు అందించారు. ఈ సందర్భంగా నాయకులను శాలువాలతో సత్కరించి గౌరవించారు.

శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అమ్మవారి శాలలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనగా, వాసవీమాత దర్శనానికి భక్తులు విశేషంగా తరలివస్తున్నారు. ఉత్సవాల్లో భాగంగా నిర్వహిస్తున్న ప్రత్యేక పూజలు, అలంకరణలు భక్తులను ఆకట్టుకుంటున్నాయి. ఈ కార్యక్రమంలో రెడ్డెం వెంకట సుబ్బారెడ్డి, వాకమల్లు రాజగోపాలరెడ్డి, అన్నపురెడ్డి శ్రీమన్నారాయణరెడ్డి, మాజీ జెడ్పీటీసీ సభ్యులు సుబ్బారెడ్డి తదితరులతో పాటు ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కోశాధికారి దుగ్గిశెట్టి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు సుంకు చిన్న సిద్ధయ్య, సుంకు నాగేశ్వరరావు, మునుగునూరు వెంకటేశ్వర్లు, కమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న శరన్నవరాత్రి ఉత్సవాల్లో వాసవీమాత దర్శనం చేసుకోవడం ఆనందంగా ఉందని నాయకులు పేర్కొనగా, వారికి ఆతిథ్యం అందించిన ఆర్యవైశ్య సభ అధ్యక్షులు అయ్యపు వెంకట సురేష్ బాబు, కమిటీ సభ్యులకు మా ఆహ్వానాన్ని స్వీకరించి విచ్చేసిన రఘురాంరెడ్డి కి, విచ్చేసిన వారందరికీ ఆర్యవైశ్య సభ తరపున కృతజ్ఞతలు తెలిపారు.








షణ్ముఖ
వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
16.10.26 శుక్రవారం

పురం...ఎవరి పరం..
ఇక...సమరమే...

టిడిపి మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా వక్కలగడ్డ?
వైకాపా అభ్యర్థిగా డాక్టర్ కనకదుర్గ
అభివృద్ధే అజెండాగా కూటమి ప్రభుత్వం
కూటమి వైఫల్యాలే అజెండాగా వైకాపా

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, అక్టోబర్ 15)

మార్కాపురం మున్సిపల్ ఎన్నికల సందడి మొదలైంది. పురపాలక సంఘంలో కేటగిరీల వారీగా రిజర్వేషన్లు ప్రకటించడంతో పాటు చైర్మన్ పదవి కూడా రిజర్వేషన్ ఖరారు కావడంతో రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది. మార్కాపురం మున్సిపల్ చైర్మన్ స్థానం ఓసీ జనరల్ కేటగిరీకి కేటాయించడంతో ప్రధాన రాజకీయ పార్టీల్లో అభ్యర్థుల ఎంపిక ప్రక్రియకు ప్రాధాన్యం పెరిగింది. ఆశావహుల్లో తమ ప్రయత్నాలను ముమ్మరం చేస్తున్నారు. మార్కాపురం మున్సిపల్ ఎన్నికలు రసవత్తరంగా మారనున్నాయి. అధికార ప్రతిపక్ష పార్టీల మధ్య ఉత్కంఠ పోరుకు సాగనుంది. నువ్వా నేనా అన్న రీతిలో సాగనున్న ఈ మున్సిపల్ పోరులో చివరికి పీఠం ఎక్కేది ఎవరనేది ఓటర్లు తేల్చనున్నారు. కూటమి అభ్యర్థిగా వక్కలగడ్డ మల్లికార్జునరావు పోటీ చేయడం దాదాపు ఖరారు కావడం, వైకాపా అభ్యర్థిగా డాక్టర్ చెప్పల్లి కనకదుర్గ బరిలో దిగనున్నట్లు నియోజకవర్గ ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు గురువారం సాయంత్రం అధికారికంగా ప్రకటించారు. ఇరు పార్టీల అభ్యర్థులు రాజకీయ అనుభవం, సామాజిక దృక్పథం కలిగిన వారు కావడంతో ప్రధాన అంశం. టిడిపి అభ్యర్థి వక్కలగడ్డ మల్లికార్జునరావు అపార రాజకీయ అనుభవంతో పాటు విస్తృత పరిచయాలు ఉన్నాయి. 2011 నుంచి 2014 జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులుగా పనిచేశారు. 2014-2019 వరకు మున్సిపల్ కౌన్సిలర్‌గా పనిచేశారు. వాణిజ్య విభాగం రాష్ట్ర కార్యదర్శిగా, శ్రీశైలం నియోజకవర్గం పరిశీలకులుగా, ప్రస్తుతం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా పనిచేస్తున్నారు. వ్యాపార రంగంతో విస్తృత పరిచయాలు కలిగిన మల్లికార్జున్ 2014లో రాజకీయ రంగ ప్రవేశం చేశారు. తన సతీమణి రాధిక మల్లికార్జున్ 2014 నుంచి 19 వరకు మున్సిపల్ చైర్మన్ గా పనిచేశారు. 2019లో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో సోదరుని సోదరిని సతీమణి కూడా కౌన్సిలర్ గా విజయం సాధించి ఐదేళ్లు





పనిచేశారు. వక్కలగడ్డ కుటుంబానికి మార్కాపురం పట్టణంలో మంచి పేరుంది. ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డికి ప్రధాన అనుచరుడిగా వ్యవహరిస్తూ 2024లో జరిగిన ఎన్నికల్లో మార్కాపురం పట్టణంలో భారీ మెజార్టీకి సాధించడంలో వక్కలగడ్డ కీలక పాత్ర పోషించారు. అపార రాజకీయ అనుభవం, పరిచయాలు కలిగిన వక్కలగడ్డ మల్లికార్జునరావు దీటైన అభ్యర్థిగా భావించి ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి దాదాపు ఖరారు చేసినట్టు సమాచారం. తెలుగుదేశం పార్టీ అభ్యర్థి మల్లికార్జునరావుకు దీటైన అభ్యర్థిగా వైకాపా డాక్టర్ చెప్పల్లి కనకదుర్గను బరిలోకి దించింది. సుమారు దశాబ్దన్నర కాలంగా రాజకీయాల్లో చురుకైన పాత్ర పోషిస్తున్న కనకదుర్గయే బలమైన అభ్యర్థిగా భావించి వైకాపా ఖరారు చేసింది. రెండు పర్యాయాలు కౌన్సిలర్‌గా పనిచేసిన డాక్టర్ కనకదుర్గ పార్టీ బలోపేతానికి ఎనలేని కృషి చేసింది. రెడ్డి సామాజికవర్గానికి చెందిన డాక్టర్ కనకదుర్గ వైద్యురాలిగా మంచి పేరుంది. 2014 నుంచి 2019 వరకు, 2019 నుంచి 2024 వరకు మున్సిపల్ కౌన్సిలర్‌గా పని చేశారు. వైకాపా ప్రభుత్వ హయాంలో శ్రీశైలం దేవస్థానం పాలకమండలి సభ్యురాలిగా కూడా డాక్టర్ కనకదుర్గ పనిచేశారు. 2019లో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో రెండు సంవత్సరాలు మున్సిపల్ చైర్మన్‌గా పనిచేసేలా ఒప్పందం కుదుర్చుకున్నప్పటికీ కార్యరూపం దాల్చలేదు.



ధైర్యాన్ని కోల్పోకుండా పార్టీ కష్ట కాలంలో కూడా అధికార పార్టీకి దిటుగా పోటీ చేయనుంది.

మున్సిపల్ అనుభవం.. మల్లికార్జునకు బలం

టీడీపీ అభ్యర్థిగా ప్రచారంలో ఉన్న వక్కలగడ్డ మల్లికార్జున భార్య వక్కలగడ్డ రాధిక 2014-2019 మధ్య మార్కాపురం మున్సిపల్ చైర్మన్‌గా పనిచేశారు. మున్సిపల్ పాలనతో కుటుంబానికి ఉన్న అనుబంధం, స్థానిక నాయకులతో పరిచయాలు తనకు కలిసివస్తాయని ఆయన అనుచరులు భావిస్తున్నారు. ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి నాయకత్వంలో మున్సిపాలిటీలో పార్టీ ఆధిపత్యం సాధించడం టీడీపీకి కీలకంగా మారింది. కూటమి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు వార్డుల వారీగా బలాబలాలను అంచనా వేసి విజయం సాధించాలనే లక్ష్యంతో పార్టీ శ్రేణులు ముందుకు సాగుతున్నట్లు సమాచారం.

వైద్య, సామాజిక సేవలు.. కనకదుర్గకు గుర్తింపు

వైసీపీ తరఫున డాక్టర్ చెప్పల్లి కనకదుర్గ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. సుమారు మూడు దశాబ్దాల వైద్య సేవలు, కనకదుర్గ ట్రస్ట్ ద్వారా నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు ఆమెకు బలంగా నిలుస్తాయని అనుచరులు చెబుతున్నారు. గతంలో కౌన్సిలర్‌గా గెలిచిన ఆమెకు చైర్మన్ పదవి దక్కుతుందనే అంచనాలు ఉన్నప్పటికీ, అప్పట్లో అవకాశం లభించలేదనే చర్చ ఉంది. ఈసారి ఆమెకు అవకాశం కల్పిస్తారా అన్నది ఆసక్తికరంగా మారింది.మాజీ ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు ఈ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంటున్నట్లు వైసీపీ వర్గాల్లో చర్చ సాగుతోంది. కనకదుర్గ అభ్యర్థిత్వం ఖరారైతే ఆమె వైద్య, సామాజిక సేవలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, వార్డులవారీగా పార్టీ బలాన్ని అంచనా వేసి గెలుపు వ్యూహాన్ని రూపొందించడం కీలకం కానుంది. స్థానిక సమస్యలు, ప్రజల ఆదరణ, పార్టీ శ్రేణుల సమన్వయంపై వైసీపీ నాయకత్వం దృష్టి సారించాల్సి ఉంటుంది.

గెలుపు లెక్కల్లో నేతలు .. ఎవరి వ్యూహం ఫలించేనో

మ్మెల్యే కందుల నారాయణరెడ్డి, మాజీ ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు తమ పార్టీలకు విజయాన్ని అందించడమే లక్ష్యంగా రాజకీయ సమీకరణాలను పరిశీలిస్తున్నట్లు స్థానికంగా చర్చ జరుగుతోంది. అభ్యర్థుల వ్యక్తిగత పరిచయాలు, నాయకుల మధ్య సమన్వయం, వార్డులవారీగా ఓటర్ల మద్దతు, పట్టణ సమస్యలపై ఇచ్చే హామీలు ఎన్నికల ఫలితాల పై ప్రభావం చూపే అవకాశముంది. మొత్తంగా మార్కాపురం మున్సిపల్ పీఠం కోసం టీడీపీ, వైసీపీ మధ్య పోటీ ఆసక్తికరంగా మారుతోంది. ఒకవైపు మున్సిపల్ పాలనతో అనుబంధం, మరో వైపు వైద్య, సామాజిక సేవల నేపథ్యం వీటికి తోడు ఇరు పార్టీల ముఖ్య నేతల వ్యూహాలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. చివరకు ఎవరి పాచిక పారుతుందో.. ఎవరి లెక్క తారుమారవుతుందో వేచి చూడాలి...రెండేళ్ల కాలంలో ప్రభుత్వం చేసిన సంక్షేమం, అభివృద్ధి టిడిపి గెలియిస్తాయని టిడిపి అభ్యర్థి, వారిని ఎండగట్టి గత ప్రభుత్వం, ప్రస్తుత ప్రభుత్వ పనితీరు మధ్య ఉన్న వ్యత్యాసాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి ఎలాగైనా గెలుస్తామని వైసీపీ అభ్యర్థి ధీమాలో ఉన్నారు.

సైకిల్ దిగి... ఫ్యాన్ కిందకి
వైఎస్సార్‌సీపీలో చేరిన 8వ వార్డు టీడీపీ నాయకులు
పార్టీ కండువా కప్పి స్వాగతం పలికిన మాజీ ఎమ్మెల్యే కెపి నాగార్జునరెడ్డి



(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, అక్టోబర్ 15)

గిద్దలూరు పట్టణంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయ ఆవరణలో రాజకీయం వేడెక్కింది. టీడీపీకి చెందిన పల్లె పుల్లారెడ్డి, బోగని హరికృష్ణ, ఆ పార్టీకి స్వస్తి పలికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. మాజీ ఎమ్మెల్యే, గిద్దలూరు నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జ్ కెపి నాగార్జునరెడ్డి సమక్షంలో మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డుకు చెందిన పల్లె పుల్లారెడ్డి, బోగని హరికృష్ణ, పలుకూరి శివకుమార్ సహా మరి కొంత మంది నాయకులు శ్రేణులతో కలసి వైఎస్సార్‌సీపీలో చేరారు. పార్టీలోకి వచ్చిన వారికి కెపి నాగార్జునరెడ్డి వైఎస్సార్‌సీపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో పార్టీ బలోపేతానికి, పట్టణంలో వైఎస్సార్‌సీపీ విజయం కోసం శాయశక్తులా కృషి చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ రాష్ట్ర మున్సిపల్ విభాగ కమిటీ కార్యదర్శి వేమిరెడ్డి రామచంద్రరెడ్డి, మానం బాలిరెడ్డి, చేరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి, పోలేపల్లి శివ, తదితరులు పాల్గొన్నారు.

నామినేషన్ ప్రక్రియలో అధికారులు బాధ్యతతో విధులు నిర్వర్తించాలి
జిల్లా కలెక్టర్ పి రాజాబాబు



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, అక్టోబర్ 15)

పురపాలక ఎన్నికల నామినేషన్ ప్రక్రియలో అధికారులు బాధ్యతతో విధులు నిర్వర్తించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి రాజాబాబు తెలిపారు. మున్సిపల్ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ పై ఈఆర్ఓలు, ఏఈఆర్ఓ లకు మొదటి దశ శిక్షణా కార్యక్రమం గురువారం స్థానిక ప్రకాశం భవనంలోని కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్‌లో జరిగింది. ఎన్నికల ప్రక్రియలో నియమ నిబంధనలు పక్కాగా పాటించాలని కలెక్టర్ చెప్పారు. ఉల్లంఘించిన వారిపై క్రమశిక్షణ చర్యలు ఉంటాయని హెచ్చరించారు. నామినేషన్ ప్రక్రియలో ఈఆర్ఓ లు, ఏఈఆర్ఓ లు విధులు, వారంతా నిర్వహించాల్సిన విధివిధానాల పై పూర్తిస్థాయిలో అవగాహన ఉండాలన్నారు. ఇందు కొరకు ఆర్ఓ హ్యాండ్ బుక్ ను పూర్తిగా అవగాహన చేసుకోవాలన్నారు. ఈ నెల 16 నుంచి 18వ తేదీ వరకు మున్సిపాలిటీలలో ▶మిగతా 4లో.....

జిల్లాలో సజావుగా స్థానిక సంస్థల ఎన్నికల ఏర్పాట్లు
జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత
జిల్లాలో ఎన్నికల నిర్వహణపై పూర్తి స్థాయి సన్నద్ధత
ఎన్నికల అధికారులకు శిక్షణ పూర్తి,
రిజర్వేషన్లు, గెజిట్ నోటిఫికేషన్లు జారీ



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, అక్టోబర్ 15)

రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఆదేశాల మేరకు మార్కాపురం జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా, పకడ్బందీగా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత తెలిపారు. నూతనంగా ఏర్పాటైన మార్కాపురం జిల్లాలో ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లు, షెడ్యూల్, ఇతర ముఖ్యమైన అంశాలను మీడియా సమావేశంలో వెల్లడించారు. జిల్లాలో మొదటిగా ఎంపీటీసీలు, ఆ తర్వాత జెడ్పీటీసీలు, చివరి దశలో గ్రామ పంచాయతీ ఎన్నికలు మూడు విడతలుగా నిర్వహించబడనున్నాయని తెలిపారు. ▶4లో.....

ఘణంగా శరన్నవరాత్రు వేడుకలు



(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, అక్టోబర్ 15) మండలంలోని మున్నంవారిపాలెం శ్రీ పోలేరమ్మ తల్లి దేవస్థానంలో కొలువైన దుర్గమ్మ శ్రీ మహ లక్ష్మీ దేవిగా దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా నల్లమోపు శ్రీనివాసరెడ్డి–చైతన్య దంపతులు ఉభయం ఇచ్చారు. అలయ అర్చికుడు ఓరుగంటి సుబ్బరెడ్డి అధ్వర్యంలో అమ్మవారిని సాంప్రదాయ బద్ధంగా పూజలు నిర్వహించి పలు నైవేద్యంలను అందించారు. శక్తి స్వరూపిణి అయిన అమ్మవారిని కొలిచినట్లయితే అష్టైశ్వర్యాలు దక్కుతాయని అర్చాక పూజారి తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్లమోపు శ్రీనివాసరెడ్డి–చైతన్య దంపతులు, గ్రామ పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

జిల్లాలో సజావుగా స్థానిక సంస్థల ఎన్నికల ఏర్పాట్లు



జిల్లాలో పొదిలి తప్ప మార్కాపురం, గిద్దలూరు, కనిగిరి మున్సిపాలిటీ స్థానాలకు ఎన్నికల ప్రక్రియ చేపట్టడం జరిగిందన్నారు. మొత్తం 100 వార్డుల్లోని 163 పోలింగ్ స్టేషన్లలో అర్బన్ లోకల్ బాడీల (యూఎల్‌బి) ఎన్నికలు ఖరారు చేయబడి, వాటికి సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయబడ్డాయని వెల్లడించారు.ఎన్నికల నోటిఫికేషన్ జారీ అయినందున, అక్టోబర్ 16వ తేదీన సంబంధిత ఎన్నికల అధికారులు నోటీసు జారీ చేయడం ద్వారా నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. నామినేషన్ల స్వీకరణ ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు కేవలం నిర్దేశిత ప్రాంతాలలో మాత్రమే స్వీకరించబడతాయని తెలిపారు. నామినేషన్లు అక్టోబర్ 16, 17, 18 తేదీలలో మూడు రోజుల పాటు కొనసాగనున్నాయన్నారు. అక్టోబర్ 19న తనిఖీ ఉంటుందని, అక్టోబర్ 21 వరకు ఉపసంహరణ గడువని, ఆ తర్వాత తుది అభ్యర్థుల జాబితా అదే రోజున ఖరారు చేయబడుతుందని తెలియజేశారు. ఎన్నికల పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియ అక్టోబర్ 28వ తేదీన జరుగుతుందని వెల్లడించారు. ఎన్నికలకు సంబంధించి జిల్లా అన్ని విధాలుగా సిద్ధంగా ఉందని, ఎన్నికల ప్రక్రియలో పాల్గొనే అధికారులు, సిబ్బందికి శిక్షణ ఇవ్వడం జరిగిందని కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లాలోని హైపర్ సెన్సిటివ్, సెన్సిటివ్ పోలింగ్ స్టేషన్ల వివరాలు రెవెన్యూ మరియు పోలీసు సంయుక్త ఆధ్వర్యంలో ఖరారు చేయబడి, బందోబస్తు ఏర్పాట్లు, వెబ్‌కాస్టింగ్, సీసీ కెమెరాల ఏర్పాటు వంటి అన్ని చర్యలు పకడ్బందీగా చేపడుతున్నామని వ్యాఖ్యానించారు. అవసరమైన చోట అదనపు సిబ్బంది, శాంతి భద్రతల పరిరక్షణకు బలగాలు, ఎం.సీ.సీ అమలుకు సంబంధించి ఫ్లయింగ్ స్క్వాడ్స్, ఎస్.ఎస్.టీ టీమ్‌లను ఏర్పాటు చేశామన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు అందరూ ఎన్నికల ప్రవర్తనా నియమావళికి (ఎం.సి.సి) లోబడి ప్రవర్తించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ విషయం పై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. జిల్లాలో ప్రతి ఓటరు నిష్పక్షపాతంగా, స్వేచ్ఛగా, నిజాయితీగా, నచ్చిన అభ్యర్థికి ఓటు వేసేలా అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతోందని, పూర్తి స్థాయిలో స్వేచ్ఛాయుత, పారదర్శక ఎన్నికలు నిర్వహించడానికి అధికారులు అందరూ సిద్ధంగా ఉన్నారని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో ఎస్పీ పంకజ్ కుమార్ మీనా, జాయింట్ కలెక్టర్ పి శ్రీనివాసులు, ఓఎస్‌డి నవజ్యోతి మిశ్రా, డిఆర్ఓ శ్రీదేవి, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

నామినేషన్ ప్రక్రియలో అధికారులు బాధ్యతతో విధులు నిర్వర్తించాలి

పోటీ చేసే అభ్యర్థుల నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ సమర్థంగా నిర్వహించాలన్నారు. ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం మూడు గంటల్లోగా నామినేషన్ల స్వీకరణ చేపట్టాలన్నారు. 19వ తేదీన నామినేషన్ల పరిశీలన పారదర్శకంగా చేపట్టాలన్నారు. 21వ తేదీన అభ్యర్థుల నామినేషన్ల ఉపసంహరణ, అదే రోజు పోటీలో ఉండే అభ్యర్థుల తుది జాబితా ప్రకటించాలన్నారు. ఈఆర్ఓ లు, ఏఈఆర్ఓల నిబద్ధతతో పనిచేయాల్సి ఉందని అధికారులకు మార్గ నిర్దేశం చేశారు. ముఖ్యంగా నామినేషన్ల ప్రక్రియ ముగిసే వరకు సమయపాలన ఉండాలని స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికల విధి నిర్వహణలో అత్యంత పారదర్శకత పాటించాలని కలెక్టర్ ఆదేశించారు. తప్పులు, పొరపాట్లు చేయకుండా ఎన్నికల ప్రవర్తన నియమావళి పై పూర్తిస్థాయి అవగాహన ఉండాలన్నారు. ఎవరికి ఎలాంటి మనహాయింపులు ఉండవని, తప్పులు చేస్తే క్రమశిక్షణ చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. ఎన్నికలు ముగిసే వరకు చిత్తశుద్ధితో విధులు నిర్వహించాలన్నారు. ఆర్ఓ కార్యాలయాల వివరాలు ముందుగానే సంబంధిత వార్డులలోని ప్రజలకు ప్రకటన చేయాల్సి ఉందన్నారు. ఆ ప్రాంతంలో లా అండ్ ఆర్డర్ అమలు కొరకు పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ఈఆర్ఓల వద్ద ముఖ్యంగా ఓటర్ల జాబితా ఉండాలని, విధుల నిర్వహణపై చెక్ లిస్ట్ పరిశీలించుకోవాలని సూచించారు. మున్సిపల్ ఎన్నికల నామినేషన్ ప్రక్రియపై ఈఆర్ఓ లు, ఏఈఆర్ఓ లు ప్రత్యేక దృష్టి సారించాలని బిసి కార్పొరేషన్ ఈడీ, స్వర్ణ గ్రామ, వార్డు సచివాలయాల జిల్లా ఇన్చార్జి అధికారి ఎం వెంకటేశ్వరరావు తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలు చేయాలని సూచించారు. నామినేషన్ ప్రక్రియ నిర్వహణపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు. నామినేషన్ ప్రక్రియ ముందు, నామినేషన్ల స్వీకరణ, పరిశీలన, తదుపరి చేపట్టాల్సిన విధులపై శిక్షణ ఇచ్చారు. నామినేషన్ల పరిశీలన, తిరస్కరణ, అభ్యర్థుల అర్హత వంటి పలు అంశాలపై క్షుణ్ణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు నగర పాలక సంస్థ కమిషనర్ వెంకట కృష్ణయ్య, ఆర్డీవో టి చంద్రశేఖర్, ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలు, తదితరులు పాల్గొన్నారు.



బ్రహ్మంగారి మఠంలో ఘనంగా శరన్నవరాత్రి ఉత్సవాలు

(షణ్ముఖ వెలుగు, బ్రహ్మంగారి మఠం, అక్టోబర్ 15) శ్రీ వీరబ్రహ్మ క్షేత్రమైన కందిమల్లాయపల్లె మఠంలో శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయని మఠం మేనేజర్ పిపిఎన్ ప్రసాద్ తెలిపారు. ఉత్సవాల్లో భాగంగా ఐదవ రోజు మఠాధిపతులు శ్రీశ్రీశ్రీ వీరధర్మజ వేంకటాద్రి స్వాముల వారి దివ్య






ఆశీస్సులతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు. ఉదయం సుప్రభాత సేవతో ప్రారంభమైన పూజలు, సాయంత్రం వేళ అత్యంత భక్తిశ్రద్ధలతో కొనసాగాయి. శ్రీ లలితా దేవి అలంకరణలో దర్శనమిచ్చిన శ్రీ గోవిందమాంబ అమ్మవారికి మఠాధిపతులు స్వయంగా ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం భక్తులతో కలిసి సామూహిక కుంకుమార్చన కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. రాత్రి పంచమ అఖండ స్థాపన మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డిపాలెం శ్రీరాం క్లాత్ మార్కెట్ మరియు భార్గవ్ ఫైనాన్స్ నిర్వాహకులు మునగాల శంకర్ రెడ్డి ధర్మపత్ని శేషమ్మ, కుమారుడు రమణారెడ్డి తాత్కాలిక ఉభయదాతలుగా వ్యవహరించగా, ఇడమకంటి జనార్ధన శివాచార్య, పోలేపల్లి రామబ్రహ్మం ఆధ్వర్యులుగా వ్యవహరించారని మేనేజర్ పిపిఎన్ ప్రసాద్ వివరించారు.

ఓటు బ్యాంకుగా కాదు

రాజ్యాధికారంలో సమాన భాగస్వాములుగా గుర్తించండి

గిద్దలూరు నియోజకవర్గంలో ఎస్సీ, ఎస్టీలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించాలి జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన ఎంఆర్‌పీఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నేదరపల్లి జయరాజ్





(షణ్ముఖ వెలుగు, కంభం, అక్టోబర్ 15) గిద్దలూరు నియోజకవర్గంలో షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల ప్రజలకు స్థానిక సంస్థల పదవుల్లో సముచిత రాజకీయ ప్రాధాన్యత కల్పించాలని కోరుతూ ఎంఆర్‌పీఎస్ మార్కాపురం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నేదరపల్లి జయరాజ్ జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఈ అంశాన్ని ప్రస్తావిస్తూ వినతిపత్రం అందజేశారు. గిద్దలూరు నియోజకవర్గ పరిధిలోని గిద్దలూరు, కంభం, అర్ధవీడు, బెస్తవారిపేట, రాచర్ల, కొమరోలు మండలాల్లో ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గాలకు చెందిన ప్రజలకు స్థానిక సంస్థల పదవుల్లో తగిన ప్రాధాన్యత దక్కడం లేదని జయరాజ్ ఆవేదన వ్యక్తం చేశారు. గత మూడు దశాబ్దాలుగా జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ సభ్యుల (జెడ్పీటీసీ), మండల ప్రజా పరిషత్ అధ్యక్షుల (ఎంపీపీ) పదవుల్లో తమ సామాజిక వర్గాలకు సముచిత అవకాశం లభించడం లేదని పేర్కొన్నారు. ఎన్నికల్లో ఎస్సీ, ఎస్టీల ఓట్లు కీలకమైనప్పటికీ.. అధికార పదవుల పంపకంలో మాత్రం వారికి తగిన ప్రాధాన్యత కల్పించడం లేదని ఆయన ఆరోపించారు. రొటేషన్, రిజర్వేషన్ల ప్రక్రియలో తమ సామాజిక వర్గాలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 243–డి స్థానిక సంస్థల్లో షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలకు రిజర్వేషన్లు కల్పించిందని, ఆ రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా రాజకీయ ప్రాతినిధ్యం ఉండాలని జయరాజ్ పేర్కొన్నారు.


జనాభా ప్రాతిపదికన రాజకీయ ప్రాధాన్యత కల్పించాలి

గిద్దలూరు నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో ఎస్సీ, ఎస్టీల జనాభా వివరాలను మండలాల వారీగా సేకరించాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు. జనాభా, అమల్లో ఉన్న రిజర్వేషన్ నిబంధనలను పరిగణనలోకి తీసుకొని జెడ్పీటీసీ, ఎంపీపీ పదవుల్లో సముచిత ప్రాతినిధ్యం కల్పించేలా ప్రభుత్వానికి నివేదిక పంపాలని విజ్ఞప్తి చేశారు. దశాబ్దాలుగా రాజకీయ అవకాశాలు దక్కలేదన్న అంశంపై సమగ్ర విచారణ జరిపి, సామాజిక న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఎస్సీ, ఎస్టీ ప్రజలు కేవలం ఓటు బ్యాంకు కాదు, ఈ దేశ పౌరులు. రాజ్యాధికారంలో సమాన భాగస్వాములు. మాకు రాజ్యాంగబద్ధమైన న్యాయం కల్పించాలి అని నేదరపల్లి జయరాజ్ తన ఫిర్యాదులో పేర్కొన్నారు.

అమ్మవారిశాలలో వైభవంగా అన్నపూర్ణాదేవి అలంకారం

5వ రోజు శరన్నవరాత్రి ఉత్సవాల్లో భక్తులకు కనువిందు చేసిన అమ్మవారు తోటోత్సవంలో వివిధ రకాల చెట్లు, మొక్కలతో ప్రత్యేక అలంకరణ





(షణ్ముఖ వెలుగు, మైదుకూరు, అక్టోబర్ 15) మైదుకూరు పట్టణంలోని అమ్మవారి శాలలో నిర్వహిస్తున్న శ్రీ వాసవీమాత దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా 5వ రోజైన గురువారం అమ్మవారు అన్నపూర్ణాదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చి కనువిందు చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన తోటోత్సవం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. అన్నపూర్ణాదేవి అలంకారంలో అమ్మవారు దివ్యంగా దర్శనమివ్వడంతో భక్తులు భక్తిపారవశ్యంలో మునిగిపోయారు. తోటోత్సవం సందర్భంగా వివిధ రకాల చెట్లు, మొక్కలతో ఆలయ ప్రాంగణాన్ని సుందరంగా అలంకరించారు. ప్రకృతి అందాలను ప్రతిబింబించేలా చేసిన ఈ ప్రత్యేక అలంకరణ భక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని అందించడంతో పాటు ఉత్సవాలకు మరింత శోభను చేకూర్చింది. అమ్మవారిని దర్శించుకునేందుకు మైదుకూరు పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ ప్రాంగణమంతా భక్తుల సందడితో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రతిరోజూ అమ్మవారికి విశిష్ట అలంకరణలు, ప్రత్యేక పూజలు నిర్వహిస్తుండటంతో భక్తులు అధిక సంఖ్యలో హాజరవుతున్నారు. ఈ ఉత్సవ కార్యక్రమాలను మైదుకూరు ఆర్యవైశ్య సభ అధ్యక్షులు బల్లాని చెన్నకేశవ ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేశారు. భక్తులకు సౌకర్యవంతమైన దర్శనం కల్పిస్తూ ఉత్సవాలను విజయవంతంగా కొనసాగిస్తున్నారు. దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 5వ రోజు నిర్వహించిన అన్నపూర్ణాదేవి అలంకారం, తోటోత్సవం ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. భక్తుల హాజరుతో అమ్మవారిశాల సందడిగా మారగా, అమ్మవారి దివ్యదర్శనం భక్తులకు భక్తి భావాన్ని, ఆధ్యాత్మిక ఆనందాన్ని అందించింది.


ఘనంగా మాగుంట జన్మదిన వేడుకలు

వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యేలు దామచర్ల జనార్దన్‌రావు, ఉగ్ర నరసింహారెడ్డి, బి ఎన్ విజయ్ కుమార్

మాగుంట రాఘవరెడ్డిని ప్రజలందరూ రానున్న రోజుల్లో ఆశీర్వదించాలి


ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి











(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 15)

ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి జన్మదిన వేడుకలు ఒంగోలులోని మాగుంట నివాసంలో గురువారం ఘనంగా నిర్వహించారు. మాగుంట అభిమానులు ఐనాబత్తిన ఘనశ్యామ్, తాత ప్రసాద్, బెల్లం సత్యనారాయణ, కుప్పా రంగసాయి, ఆవుల రమణా రెడ్డి ఏర్పాటు చేసిన కేకును ఒంగోలు, కనిగిరి, ఎమ్మల్యే లు దామచర్ల జనార్దన్ రావు , ముక్కు ఉగ్రనరసింహ రెడ్డి, యువనాయకుడు మాగుంట రాఘవ రెడ్డి,వై పాలెం ఇంచార్జి ఎరిక్షన్ బాబు, మాజీ ఎమ్మల్యే బాచిన గరటయ్య, పలువురు మాగుంట అభిమానుల సమక్షంలో జన్మదిన కేకు ను మాగుంట శ్రీనివాసులు రెడ్డి కట్ చేశారు. వేదపండితులు మాగుంటకు వేద ఆశ్వరవచనం అందజేశారు. అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ జిల్లాలో అజాతశత్రువుగా ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి నిలిచిపోయాడని పలువురు కొనియాడారు. కులమతాలకు అతీతంగా అందర్నీ ఆదరించే కుటుంబం అని అన్నారు మాగుంట అంటేనే జిల్లాలో ఒక బ్రాండ్ అని తెలియజేశారు జిల్లా ప్రజల ఆకాంక్షలను తెలుసుకొని వారి ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజలందరినీ కలుపుకొని పనిచేయడమే మాగుంట కుటుంబం



నైజం అని అన్నారు రానున్న భావితర యువ నాయకుడు మాగుంట రాఘవరెడ్డిని ప్రజలందరూ రానున్న రోజుల్లో ఆశీర్వదించాలని కోరారు జిల్లాలో మాగుంట కుటుంబం చేసిన సేవలు మర్చిపోలేని వని అన్నారు వెనుకబడిన ప్రకాశం జిల్లాలో కాలేజీలు స్థాపించి విద్యావ్యాప్తికి ఎంతగానో కృషి చేశారని గుర్తు చేశారు జిల్లా ప్రజల హృదయాల్లో మాగుంట అనే పేరు సుస్థిరం చేశారన్నారు అందరికీ అందుబాటులో ఉంటూ సేవా కార్యక్రమాలు చేస్తున్న మాగుంట కుటుంబం భావితర నాయకుడు రాఘవరెడ్డిని అందరూ ఆదరించాలన్నారు ఇంకా మాగుంట కుటుంబ సేవలు కొనసాగేలాగా భగవంతుడు ఆయురారోగ్యాలు కల్పించి మంచి మనసును ప్రసాదించాలని కోరారు 40 సంవత్సరాల రాజకీయాల్లో ఐదు సార్లు పార్లమెంటు సభ్యుడిగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేసిన మంచి వ్యక్తి మాగుంట శ్రీనివాసులు రెడ్డి 74వ జన్మదిన జరుపుకోవటం ఎంతో సంతోషమన్నారు.ఇంకా ఇలాంటి సేవలు ప్రజలకు అందించాలని కోరారు. ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ 1991 లో జిల్లాలో రాజకీయ ప్రవేశం చేసిన తన అన్న మాగుంట సుబ్బరామరెడ్డిని ఆదరించినట్లుగానే గత 36 సంవత్సరాలుగా తమ కుటుంబాన్ని జిల్లా ప్రజలు ఎంతగానో ఆదరణ చూపారని వారందరికీ తమ తరఫున కృతజ్ఞతలు తెలుపుతున్నాను అని అన్నారు జిల్లా ప్రజల ప్రేమ అభిమానంతో ఈ ప్రాంతానికి సేవ చేసే అవకాశం మాగుంట కుటుంబానికి కల్పించారని అన్నారు ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పినట్లు మాగుంట కుటుంబానికి జిల్లాలో ఒక గుర్తింపు ఇచ్చింది ప్రజలే అని అన్నారు వయసు రీత్యా ఎక్కువ సమయం పని చేయలేకపోతున్నామని అన్నారు సరైన సమయంలో రాఘవరెడ్డిని రాజకీయాల్లోకి తేవాలని సీఎం చెప్పారని అదేవిధంగా రానున్న ఎన్నికల్లో యువతను ప్రోత్సహించే దిశలో భాగంగా రాఘవరెడ్డిని జిల్లా ప్రజలందరూ ఆశీర్వదించాలని కోరారు మాగుంట జన్మదిన సందర్భంగా సంతనూతలపాడు శాసనసభ్యులు బి. ఎన్.విజయ్ కుమార్ మాగుంటను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు ఆయనతో పాటు మద్దిపాడు మండలం నాయకులు ఉప్పుగుండూరు నాగేశ్వరరావు, పోతినేని శ్రీనివాసరావు (పి. ఎస్.ఆర్), మందపల్లి శ్రీనివాసరావు, ఒంగోలు నాయకులు ఏఎంసీ చైర్మన్ రాచగర్ల వెంకట్రావు, సూపర్ బజార్ చైర్మన్ పల్లపోతు వెంకటేశ్వర్లు, బండారు మదన్, పప్పు శ్రీనివాసరావు, గడ్డం ఆదినారాయణ, పాలూరి వెంకటేశ్వరరెడ్డి, ఏడుకొండలు, సిద్ధిక్ (బబ్లు), ద్రావిడ దేశం కృష్ణారావు, పలువురు మాజీ మున్సిపల్ చైర్మన్లు కార్పొరేటర్లు వివిధ హోదాల్లో ఉన్న ప్రజాప్రతినిధులు తెలుగుదేశం పార్టీ జనసేన, బిజెపి నాయకులు, మాగుంట అభిమానులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.









ప్రజాసత్తా రాజకీయ పార్టీలకు సంబంధం లేని సేవా సంస్థ



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, అక్టోబర్ 15)

ఆత్మకూరు మున్సిపల్ ఎన్నికలు ఈ నెల 28న జరుగుతున్న సందర్భంగా ప్రజాసత్తా ఎన్నికల ప్రక్రియలో భాగంగా గురువారం ఆత్మకూరు మునిసిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ సి గంగా ప్రసాద్‌ను ప్రజాసత్తా వ్యవస్థాపక, జాతీయ అధ్యక్షులు పులగర శోభనబాబు కలిసి మాట్లాడారు. ప్రజాసత్తా ఎటువంటి రాజకీయ పార్టీలకు సంబంధం, అనుబంధం లేని సేవ సంస్థ అని తెలిపారు. 2004 నుండి అన్ని ఎన్నికలలో ప్రజాసత్తా ఎన్నికల ప్రక్రియ–పర్యవేక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పులగర పేర్కొన్నారు. ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని 28 వార్డులలో పోటీ చేయనున్న అభ్యర్థులకు అధికారులు నిష్పక్షపాతంగా ఎన్నికల నియమావళి ప్రకారం సలహాలు, సూచనలతో సహకరించాలని కమీషనర్‌ను కోరినట్లు శోభనబాబు తెలిపారు. అభ్యర్థులు, ఓటర్లు ఎన్నికల విధులలోని అన్ని శాఖల అధికారుల సలహాలు సూచనలు పాటించాలని, ఎన్నికల ప్రశాంతతకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఓటర్లు విధిగా ఓటు వేసి 100 శాతం పోలింగ్ నమోదుకు సహకరించాలని పిలుపు ఇచ్చారు.

బ్రహ్మంగారి మఠంలో ఘనంగా వైయస్ఆర్‌సిపి కార్యాలయ ప్రారంభోత్సవం

స్థానిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయమే లక్ష్యం

మండలంలో పార్టీ జెండా ఎగరేస్తాం

మైదుకూరు మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి,

జిల్లా అధ్యక్షులు పి రవీంద్రనాథ్‌రెడ్డి, ఎమ్మెల్సీ ఆర్ రమేష్ యాదవ్ ధీమా

(షణ్ముఖ వెలుగు, బ్రహ్మంగారి మఠం, అక్టోబర్ 15)

మైదుకూరు నియోజకవర్గంలోని బి మఠం మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని గురువారం మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షులు పి రవీంద్రనాథ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి, ఎమ్మెల్సీ ఆర్ రమేష్ యాదవ్, నియోజకవర్గ పరిశీలకులు రాజగోపాల్‌రెడ్డి, బి మఠం మండల కన్వీనర్ మేకల రత్న కుమార్, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు నెలటూరు సుబ్బారెడ్డి, రాష్ట్ర నాయకులు, తదితరులు హాజరయ్యారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పార్టీ కార్యాలయాలు ప్రజలకు, పార్టీ కార్యకర్తలకు మధ్య వారధిగా నిలవాలని, స్థానిక ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే బలమని, ప్రజలతో మమేకమై వారి కష్టసుఖాల్లో భాగస్వాములవుతూ పార్టీని మరింత బలోపేతం చేయాలని సూచించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ప్రతి నాయకుడు, ప్రతి కార్యకర్త సమన్వయంతో పనిచేయాలని అన్నారు. రానున్న స్థానిక ఎన్నికల్లో బి.మఠం మండలంలో వైఎస్సార్‌సీపీ ఘన విజయం సాధిస్తుందనే ధీమాను నాయకులు వ్యక్తం చేశారు. ప్రజల ఆశీస్సులు, కార్యకర్తల కృషి, పార్టీ పట్ల ప్రజల్లో ఉన్న విశ్వాసమే తమ విజయానికి పునాది అని పేర్కొన్నారు. వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో అమలైన సంక్షేమ పథకాలు, ప్రజలకు అందించిన సేవలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, ప్రస్తుత కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ, ప్రజలకు అందుబాటులో ఉండే నాయకత్వాన్ని అందించడమే వైఎస్సార్‌సీపీ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు,నియోజకవర్గ నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.







కలాంకు నివాళులర్పించిన ఎమ్మెల్యే నాగేశ్వరరావు



(షణ్ముఖ వెలుగు, కందుకూరు, అక్టోబర్ 15)

మాజీ రాష్ట్రపతి, భారతరత్న, స్వర్గీయ డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం 95వ జయంతిని కందుకూరు టిడిపి కార్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు కలాం చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. దేశం గర్వించేలా శాస్త్రవేత్తగా అనేక సేవలు అందించారని, రాష్ట్రపతి పదవికి కూడా వన్నెతెచ్చారని ఎమ్మెల్యే నాగేశ్వరరావు కొనియాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, రూరల్ అధ్యక్షుడు బుస్సారెడ్డి కృష్ణారెడ్డి, పట్టణ మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఖాదర్ బాషా, నెల్లూరు పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ రూబీ, రాష్ట్ర ముస్లిం మైనార్టీ సెల్ అధికార ప్రతినిధి షేక్ రఫీ, నియోజకవర్గ ఐటీడీపీ అధ్యక్షుడు షేక్ మున్నా, ఫిరోజ్, ఖాదర్, వార్డు అధ్యక్షులు గౌస్ బాషా, నాయక్ రసూల్, నజీర్, ఆల్ బాషా, మైనారిటీ నాయకులు జియావుద్దీన్, నాయబ్ రసూల్, వలీబాషా, కాలేషా, అర్షద్, గౌస్ బాషా, రెహమాన్, ఖుద్దూస్, సయ్యద్, సుభాని, తదితరులు పాల్గొన్నారు.

దర్శి మున్సిపల్ ఎన్నికల పోలింగ్ కేంద్రాలు పరిశీలించిన ప్రకాశం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు

ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు

(షణ్ముఖ వెలుగు, దర్శి ఇన్‌ఛార్జి, అక్టోబర్ 15)

స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు గురువారం దర్శి మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలు, గాంధీనగర్ లోని ప్రాథమిక పాఠశాల, చింతలపాలెంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలోని పోలింగ్ కేంద్రాలను మరియు చెక్ పోస్ట్ వద్ద భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను అధికారులతో సమీక్షించారు. పోలింగ్ కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లు, మౌలిక సదుపాయాలు, భౌగోళిక పరిస్థితులు, రాకపోకల మార్గాలు, రూట్ మ్యాప్‌లు, స్ట్రాంగ్ రూమ్‌ల భద్రత తదితర అంశాలను జిల్లా ఎస్పీ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా, ప్రశాంతంగా జరిగేలా ముందస్తు ప్రణాళికతో పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని సంబంధిత పోలీసు అధికారులను ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా క్యూ లైన్ల నిర్వహణ, ట్రాఫిక్ నియంత్రణ, పోలీసు బందోబస్తు తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. గత ఎన్నికల అనుభవాలను దృష్టిలో ఉంచుకుని సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని, ఎన్నికల ప్రక్రియకు విఘాతం కలిగించే అవకాశం ఉన్న వ్యక్తులను గుర్తించి చట్టప్రకారం ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని, ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసు అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన నేపథ్యంలో, రేపటి నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కానున్న నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి







అమల్లోకి వచ్చిందన్నారు. ఈ క్రమంలో దర్శి మున్సిపల్ పరిధిలోని మూడు సమస్యాత్మక పోలింగ్ లొకేషన్లను సందర్శించి, ఒకే లొకేషన్ లో ఎక్కువ పోలింగ్ స్టేషన్లు ఉండటం, గతంలో జరిగిన సంఘటనలు, ఇతర అంశాలను పరిగణనలోకి తీసుకుని సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించినట్లు తెలిపారు. దర్శి మున్సిపాలిటీ పరిధిలో 28 వార్డులు, 14 పోలింగ్ లొకేషన్లు, 51 పోలింగ్ స్టేషన్లు ఉండగా, సుమారు 29 వేల మందికి పైగా ఓటర్లు ఉన్నారన్నారు. ఎన్నికల సమయంలో ఓటర్లు ప్రశాంతమైన వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకునేలా పోలీసు శాఖకు, జిల్లా యంత్రాంగానికి ప్రజలు సహకరించాలని కోరారు. రాజకీయ పార్టీల నాయకులు, అభ్యర్థులు, ప్రత్యర్థి అభ్యర్థులు సహా పోటీలో ఉన్న ప్రతి ఒక్కరూ ఎన్నికల ప్రవర్తనా నియమావళికి లోబడి, ఎన్నికలు పారదర్శకంగా, ప్రశాంతంగా జరిగేందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ప్రక్రియలో నిన్నటి నుంచి దర్శి మున్సిపల్ పరిధిలో మూడు చెక్‌పోస్టులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గత నెల రోజులుగా విస్తృతంగా పల్లెనిద్ర కార్యక్రమాలు, పోలింగ్ స్టేషన్ల విజిట్,సమస్యాత్మక గ్రామాల పర్యటనలు, నాన్ బెయిలబుల్ వారెంట్ల అమలు పరచటం, రౌడీషీటర్లు (చెడు నడత గల వ్యక్తులు), ట్రబుల్ మాంగర్స్ ముందస్తుగా బైండోవర్ చేయడం జరిగిందన్నారు. ఎన్నికల నిర్వహణకు ప్రశాంత వాతావరణాన్ని కల్పించి, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ఎన్నికలు స్వేచ్ఛగా, శాంతియుతంగా, నిష్పక్షపాతంగా జరిగేలా పోలీసు శాఖ కృషి చేస్తుందని జిల్లా ఎస్పీ తెలిపారు. జిల్లా ఎస్పీ వెంట అడిషనల్ ఎస్పీ యన్ యుగంధర్‌బాబు, దర్శి డిఎస్పీ బాల మురళీకృష్ణ, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, దర్శి సీఐ నాగమల్లేశ్వరరావు, దర్శి ఎస్ఐ ఏడుకొండలు, సిబ్బంది ఉన్నారు.





స్థానిక సంస్థల్లో విజయమే లక్ష్యంగా పనిచేయాలి

అన్ని వర్గాలకు ప్రాధాన్యం.. సమన్వయంతో ముందుకు సాగాలి
అభ్యర్థుల ఎంపికపై పార్టీ నిర్ణయమే అంతిమం
పర్చూరు పార్టీ కార్యాలయంలో కార్యకర్తలకు ఎమ్మెల్యే ఏలూరి పిలుపు

(షణ్ముఖ వెలుగు, పర్చూరు, అక్టోబర్ 15)

స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త సమష్టిగా కృషి చేయాలని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పిలుపునిచ్చారు. గురువారం పర్చూరు తెలుగుదేశం పార్టీ కార్యాల యంలో కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర ర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ శ్రేణులంతా సోదరభావంతో, పరస్పర సమన్వయంతో పనిచేస్తూ తిరుగులేని విజయం సాధించే దిశగా ముందుకు సాగాలని సూచించారు. స్థానిక సంస్థల్లో అన్ని కులాలు, వర్గాలకు తగిన ప్రాధాన్యం కల్పించేలా పార్టీ ముందుకు సాగుతుందని పేర్కొన్నారు.పార్టీ విజయమే ధ్యేయంగా ప్రతి నాయకుడు, కార్యకర్త బాధ్యతతో వ్యవహరించాలని అన్నారు. వ్యక్తిగత అభిప్రాయాలు, విభేదాలకు తావివ్వకుండా పార్టీ ప్రయోజనాలకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. స్థానిక సంస్థల్లో పోటీ చేసే అభ్యర్థుల ఎంపిక విషయంలో పార్టీ అధిష్ఠానం తీసుకునే నిర్ణయమే అంతిమమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. పార్టీ నిర్ణయానికి ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని, ఎంపికైన అభ్యర్థుల విజయానికి సమష్టిగా కృషి చేయాలని కోరారు. క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉంటూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లా లని సూచించారు. ప్రతి కార్యకర్తను కలుపుకొని ముందుకు సాగు తూ, ఐక్యతను బలంగా చాటాలని ఏలూరి పిలుపునిచ్చారు. సమన్వయం, క్రమశిక్షణ, సమష్టి కృషితో స్థానిక సంస్థల ఎన్నికల్లో ఘన విజయం సాధించేలా పార్టీ శ్రేణులు ఇప్పటి నుంచే కార్యా చరణకు సిద్ధం కావాలని అన్నారు. అనంతరం నూతనంగా నిర్మిం చిన ఖాజా ఖిజర్ మహల్ జేఆర్కే సినిమా హాల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇరుముడి సినిమాను తిలకించారు.





మున్సిపల్ ఎన్నికల నామినేషన్ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్, ఎస్పీ ఏర్పాట్ల పై అధికారులకు కీలక సూచనలు

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, అక్టోబర్ 15)

మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో మార్కాపురం మున్సిపాలిటీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాన్ని గురువారం జిల్లా కలెక్టర్ ఎం విజయసునీత, ఎస్పీ పంకజ్ కుమార్ మీనాలు సందర్శించి ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎన్నికల నామినేషన్ల స్వీకరణకు అవసరమైన స్టేషనరీ, రిజిస్టర్లు, ఇతర రికార్డులు అందుబాటులో ఉన్నాయా లేదా అని ఎన్నికల సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. నామినేషన్ ప్రక్రియకు అవసరమైన అన్ని ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేసి, అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులకు సూచించారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను నిబంధనల ప్రకారం, పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు. జిల్లా ఎస్పీ నామినేషన్ కేంద్రంలో చేపట్టిన పోలీస్ భద్రతా ఏర్పాట్లను పరిశీలించి, శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులకు సూచించారు. నామినేషన్ కేంద్రం వద్ద అవసరమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని, రద్దీని నియంత్రిస్తూ అభ్యర్థులు, ఎన్నికల సిబ్బంది సజావుగా రాకపోకలు సాగించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎన్నికల నియమావళిని కచ్చితంగా అమలు చేస్తూ, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా అధికారులు సంబంధిత సిబ్బందికి పలు ముఖ్య సూచనలు చేశారు. నామినేషన్ల స్వీకరణకు అవసరమైన స్టేషనరీ, రికార్డులు, ఇతర సామగ్రిని ముందుగానే సిద్ధంగా ఉంచాలన్నారు. నామినేషన్ ప్రక్రియను ఎన్నికల నిబంధనల ప్రకారం క్రమబద్ధంగా, పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. నామినేషన్ కేంద్రం వద్ద తగిన పోలీసు భద్రతను ఏర్పాటు చేసి, శాంతిభద్రతలను పర్యవేక్షించాలన్నారు. అభ్యర్థులు, వారి ప్రతినిధుల రాకపోకలకు సంబంధించి నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలన్నారు. కేంద్రం వద్ద రద్దీని నియంత్రించి, ఎన్నికల విధులకు ఎలాంటి ఆటంకం కలగకుండా చూడాలన్నారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ పి శ్రీనివాసులు, ఓఎస్‌డి (అడ్మిన్) నవజ్యోతి మిశ్రా, తదితర అధికారులు పాల్గొన్నారు.



బద్వేల్‌లో సినీ నటుడు మురళి బాబాయ్‌కి ఘన సత్కారం

మురళి బాబాయిని శాలువాతో ఘనంగా సత్కరించిన కడప జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు
అద్భుత నటనపై ప్రశంసల జల్లు






(షణ్ముఖ వెలుగు, బద్వేల్, అక్టోబర్ 15)

ఎనెల్లూరు జిల్లాలో జరిగే ఓ ఈవెంట్ నిమిత్తం బద్వేల్ మీదుగా విచ్చేసిన ప్రముఖ సినీ నటుడు మురళి బాబాయ్ శివసాయి ఈవెంట్స్ తరఫున కడప జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వల్లంకొండు వెంకట రమణ స్వగృహానికి విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయనను ఘనంగా శాలువాతో సత్కరించి, స్వామివారి చిత్రపటాన్ని బహూకరించడం జరిగింది. మురళి బాబాయ్ ఈవెంట్స్ సినిమాలలో కనబరుస్తున్న నటన అత్యంత అద్భుతంగా ఉందని ఈ సందర్భంగా కొనియాడారు. ఇప్పటికే మెగాస్టార్ చిరంజీవిని కూడా కలిసి తన ప్రతిభను చాటుకున్న ఆయన నటనను, ఆయన పడుతున్న కృషిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కడప జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మల్లంకొండు వెంకటరమణ, గౌరవ సలహాదారులు వల్లంకొండు ధనలక్ష్మి,చక్క యశస్విని శివసాయి ఈవెంట్స్ ప్రతినిధి సాయి, కళ్యాణి, తదితరులు పాల్గొన్నారు.

శ్రీ ఈశ్వరీ దేవి ఆశ్రమంలో వైభవంగా శరన్నవరాత్రి ఉత్సవాలు

శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవి అలంకారంలో అమ్మవారి దర్శనం





(షణ్ముఖ వెలుగు, బద్వేల్, అక్టోబర్ 15)

బద్వేల్‌లోని కుమ్మరి కొట్టాలు ప్రాంతంలో వెలసిన శ్రీ ఈశ్వరీ దేవి ఆశ్రమంలో శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాలలో భాగంగా గురువారం జగన్మాత శ్రీ ఈశ్వరీ దేవి అమ్మవారు భక్తులకు శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవి దివ్య అలంకారంలో దర్శనమిచ్చి కనువిందు చేశారు. ఉదయం నుంచే ఆశ్రమంలో పూజా కార్యక్రమాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. అమ్మవారికి అత్యంత ప్రీతికరమైన హోమం, గణపతి పూజతో పాటు ప్రత్యేక అష్టోత్తర నామాలు, విశేష పూజా కైంకర్యాలను వేదోక్తంగా నిర్వహించారు. ఆశ్రమ పీఠాధిపతులు శ్రీశ్రీ గోవిందే సుబ్బరాయుడు స్వాములవారి దివ్య ఆశీస్సులతో, ఆశ్రమ కమిటీ సభ్యులు గోవిందే నాగరత్నాచారి, కమ్మర వెంకట రాజేష్ ఆచారి, గోవిందే చిన్న బ్రహ్మయ్యాచారి, సివి నాగేశ్వరరావు తదితరుల పర్యవేక్షణలో ఈ కార్యక్రమాలు అట్టహాసంగా జరుగుతున్నాయి. విచ్చేసిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని రకాల ఏర్పాట్లు ఘనంగా చేపట్టారు. శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవి రూపంలో కొలువుదీరిన అమ్మవారిని భక్తులు పెద్ద సంఖ్యలో సందర్శించుకుని, తీర్థప్రసాదాలు స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని శ్రీ ఈశ్వరీ దేవి ఆహ్వాన కమిటీ సభ్యులు కోరారు.

రాష్ట్రీయ ఏక్తా దివస్ 2026, జాతీయ మోటార్ సైకిల్ ర్యాలీకి ప్రకాశం జిల్లా పోలీసులు, ఈగల్ సిబ్బంది ఘన స్వాగతం

బ్రేక్ ది సైలెన్స్, ఆపరేషన్ త్రిశూల్‌లో భాగంగా పేస్ కాలేజీ విద్యార్థులకు డ్రగ్స్ పై అవగాహన కార్యక్రమం

దేశ ఐక్యత, సమగ్రతను చాటుతూ మాదకద్రవ్యాల నిర్మూలనపై యువతకు అవగాహన



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 15)

ఐజీపీ, ఈగల్ విభాగం వారి ఆదేశాల మేరకు, జాతీయ ఐక్యతా దినోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన బైక్ ర్యాలీలో పాల్గొంటున్న సీఆర్‌పీఎఫ్ బృందం సమన్వయంతో, గుంటూరు రేంజ్, ప్రకాశం జిల్లా ఈగల్ సెల్స్ సంయుక్తంగా టంగుటూరు మండలం, వల్లూరులోని పేస్ కళాశాలలో సమగ్ర మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించాయి. పెరుగుతున్న మాదకద్రవ్యాల దుర్వినియోగం వల్ల కలిగే ముప్పు, శారీరక, మానసిక ఆరోగ్యంపై వాటి దుష్ప్రభావాలు, సామాజిక, చట్టపరమైన పరిణామాలు, అలాగే యువతలో మాదకద్రవ్యాల దుర్వినియోగాన్ని నివారించాల్సిన ప్రాముఖ్యతపై విద్యార్థులకు అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం. ఈ కార్యక్రమంలో మాదకద్రవ్యాల దుర్వినియోగం యొక్క వివిధ రూపాలు, మత్తు కలిగించే, మానసిక స్థితిపై ప్రభావం చూపే పదార్థాల దుర్వినియోగ పద్ధతుల గురించి విద్యార్థులకు వివరించారు. వ్యసనపదార్థాల వినియోగం వల్ల శారీరక ఆరోగ్యం, మానసిక శ్రేయస్సు, విద్యాభ్యాసం, కుటుంబ సంబంధాలు, భవిష్యత్తులో వృత్తిపరమైన అవకాశాలపై కలిగే దుష్పరిణామాలను తెలియజేశారు. ముఖ్యంగా, యువత తోటివారి ఒత్తిడి, ఉత్సుకత, తప్పుదారి పట్టించే ప్రభావాల వల్ల మాదకద్రవ్యాల దుర్వినియోగానికి గురయ్యే ప్రమాదం ఉందని వివరించారు. మాదకద్రవ్యాల వినియోగానికి దారితీసే పరిస్థితులను గుర్తించి, వాటికి దూరంగా ఉండటం, తోటివారి ఒత్తిడిని ధైర్యంగా ఎదుర్కోవడం, ఆలోచించి నిర్ణయాలు తీసుకోవడం, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవడం యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. వ్యసనపదార్థాలతో ప్రయోగాలు చేయవద్దని, మాదకద్రవ్యాలకు సంబంధించిన కార్యకలాపాలు ఎదురైనా లేదా వాటిని వినియోగించమని ఎవరైనా







ఒత్తిడి చేసినా వెంటనే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా ఇతర బాధ్యతగల వ్యక్తుల సలహా తీసుకోవాలని సూచించారు. అంతేకాకుండా, మాదకద్రవ్యాల దుర్వినియోగాన్ని అరికట్టడంలో ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని వివరించారు. తమ స్నేహితులు, కుటుంబ సభ్యులు, సమాజంలో మాదకద్రవ్యాల వ్యతిరేక సందేశాలను వ్యాప్తి చేయడంలో విద్యార్థులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. అప్రమత్తంగా ఉంటూ, మాదకద్రవ్యాలకు సంబంధించిన కార్యకలాపాలపై సమాచారం తెలిస్తే సంబంధిత అధికారులకు తెలియజేయాలని, మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణాను అరికట్టడంలో చట్ట అమలు సంస్థలకు సహకరించాలని ప్రోత్సహించారు.

మాదకద్రవ్య రహిత సమాజ నిర్మాణంలో ఈగల్ బృందాలు, సిఆర్‌పిఎఫ్ సిబ్బంది, విద్యాసంస్థలు, ప్రజల మధ్య సమన్వయం ఎంతో అవసరమని ఈ కార్యక్రమం ద్వారా వివరించారు. బైక్ ర్యాలీలో ఈగల్ బృందం పాల్గొనడం ఈ అవగాహన కార్యక్రమానికి మరింత ప్రాధాన్యతను చేకూర్చింది. మాదకద్రవ్యాల దుర్వినియోగాన్ని నివారించేందుకు చట్ట అమలు సంస్థలు సమిష్టిగా చేస్తున్న కృషిని ఈ కార్యక్రమం చాటిచెప్పింది. విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి, తమ ఆరోగ్యాన్ని, భవిష్యత్తును కాపాడుకోవాలని, మాదకద్రవ్య రహిత సమాజ నిర్మాణానికి తమ వంతు కృషి చేయాలని పిలుపునిస్తూ కార్యక్రమాన్ని ముగించారు. విద్యార్థుల్లో మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహనను బలోపేతం చేయడంతో పాటు, మాదకద్రవ్యాల నిర్మూలన పోరాటంలో యువత భాగస్వామ్యాన్ని పెంపొందించేందుకు ఈ కార్యక్రమం ఒక ముఖ్యమైన ముందడుగుగా నిలిచింది. రాష్ట్రీయ ఏక్తా దివస్ 2026 సందర్భంగా దేశ ఐక్యత, సమగ్రతను చాటుతూ సీఆర్‌పీఎఫ్ సిబ్బంది 10వ తేదీ నుండి 26వ తేదీ వరకు అండమాన్ నికోబార్ దీవుల నుంచి గుజరాత్ వరకు జాతీయ మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహిస్తున్నారు. ఈ ర్యాలీ ప్రకాశం జిల్లాకు చేరుకున్న సందర్భంగా ప్రకాశం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు ఆదేశాల మేరకు ఏఆర్ అదనపు ఎస్పీ నాగేశ్వరరావు, డీఎస్పీ శ్రీనివాసరావు, ఈగల్ బృందం సిబ్బంది ర్యాలీలో పాల్గొన్న వారికి డీటీసీ వద్ద ఘన స్వాగతం పలికారు.

ఎంపీ మాగుంటకు శుభాకాంక్షలు తెలియజేసిన మండవ మురళీకృష్ణ



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 15)

ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డికి కమ్మవారి సేవా సంఘం అధ్యక్షులు మండవ మురళీకృష్ణ మాగుంట నివాసంలో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆ కలియుగ దైవం వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు మీకు ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు. ఆయనతోపాటు బొడ్డపాటి వెంకట్, తదితరులు ఎంపికి శుభాకాంక్షలు తెలియజేశారు.

బ్యాలెట్ పత్రాల ప్రచురణకు సిద్ధంగా ఉండాలి






(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, అక్టోబర్ 15)

పురపాలక ఎన్నికలకు సంబంధించిన బ్యాలెట్ పత్రాల ప్రచురణకు సిద్ధంగా ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి రాజాబాబు తెలిపారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణపై మున్సిపల్ కమిషనర్లతో గురువారం స్థానిక ప్రకాశం భవనంలోని వీక్షణ సమావేశ మందిరంలో ఆయన సమావేశం నిర్వహించారు. ఎన్నికలకు అవసరమైన బ్యాలెట్ బాక్స్ లను సమకూర్చుకోవాలని కలెక్టర్ చెప్పారు. పురపాలక ఎన్నికలకు ముందే అవసరమైన ముందస్తు భద్రతా చర్యలు తీసుకోవాలన్నారు. సమస్యాత్మక, తీవ్రసమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను ముందస్తుగా గుర్తించి భద్రతా చర్యలకు ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. ఎప్పటికప్పుడు వివరాలను కలెక్టరేట్ కు సమాచారం అందించాలన్నారు. ఎన్నికలకు అవసరమైన సామగ్రి కొనుగోలు చేయాలని సూచించారు. బ్యాలెట్ బాక్సులు భద్రంగా ఉంచడానికి స్ట్రాంగ్ రూమ్ లు, కౌంటింగ్ సెంటర్ లను గుర్తించాలన్నారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్, రిసెప్షన్ సెంటర్ లను గుర్తించాలన్నారు. పురపాలక సంఘాల వారీగా రూపొందించిన ముందస్తు ప్రణాళికలపై నివేదించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు, డిఆర్ఓ పి వెంకటరమణ, జడ్పీ సీఈవో చిరంజీవి, ఒంగోలు నగర పాలక సంస్థ కమిషనర్ వెంకట కృష్ణయ్య, మున్సిపాలిటీల కమిషనర్లు, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు సీహెచ్ శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన రిటర్నింగ్ ఆఫీసర్ ఎం నాగరాజు



(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, అక్టోబర్ 15)

స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో అత్యంత సమస్య ఆత్మకమైన, పోలీస్ రికార్డులెక్కిన పోలింగ్ కేంద్రాలను రిటర్నింగ్ ఆఫీసర్ ఎం నాగరాజు వివిధ శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు, 2024 మే 13న నిర్వహించిన సాధారణ ఎన్నికల్లో ఉద్రిక్తతలు దాడులు ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల ధ్వంసమైన రెంటాల పాల్వాయి గేటు గ్రామాల్లో పలు పోలింగ్ స్టేషన్లను సందర్శించి నెలకొన్న పరిస్థితులను ఆరా తీశారు, గాలి వెలుతురు మంచినీటి సౌకర్యము విద్యుత్తు టాయిలెట్స్ రవాణా తదితర సౌకర్యాలను గురించి ఉన్నతాధికారులకు నివేదిక సమర్పించనున్నట్లు ఆర్వో చెప్పారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ మర్రి దీప్తి, డిప్యూటీ ఎంపీడీవో బాబురావు, ఎస్ఐ సిహెచ్ నాగార్జున, కార్యదర్శులు పాల్గొన్నారు.

రామాయపట్నం పల్లెపాలెంను పోర్టు నిర్వాసిత గ్రామంగా గుర్తించాలి

రామయపట్నం పోర్టు ప్రభుత్వమే నిర్వహించాలి

అఖిలభారత రైతు కూలీ సంఘం, భారత కార్మిక సంఘాల సమాఖ్య డిమాండ్

(షణ్ముఖ వెలుగు, కందుకూరు, అక్టోబర్ 15)



రామాయపట్నం పోర్టు ప్రైవేటీకరిస్తూ 2026 అక్టోబర్ 5వ తేదీన వేసిన టెండర్లను రద్దు చేయాలని, రామాయపట్నం పోర్టును ప్రభుత్వమే నిర్వహించాలని రామాయపట్నం పల్లెపాలెంను పోర్టు నిర్వాసిత గ్రామంగా గుర్తించి ఆర్ఆర్ ప్యాకేజీ అమలు చేయాలని అఖిల భారత రైతు కూలి సంఘం జిల్లా అధ్యక్షులు కేమ నాంచార్లు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం కందుకూరు సబ్ కలెక్టర్ కార్యాలయంలో డీఈవో శాంతికి అఖిల భారత రైతు కూలి సంఘం, భారత కార్మిక సంఘాల సమాఖ్య ప్రతినిధి బృందం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కె నాంచార్లు మాట్లాడుతూ గుడ్లూరు మండలం ఆవలవారిపాలెం, కర్లపాలెం, మొండివారిపాలెం దగ్గర సముద్రతీరంలో రామాయపట్నం పోర్టును రాష్ట్ర ప్రభుత్వం రూ.4929.39 వేల కోట్ల రూపాయలతో నిర్మిస్తుంది, 85.5% పోర్టు తొలి దశనిర్మాణం పూర్తయింది. ఈ దశలో వాణిజ్య కార్యకలాపాలు ప్రారంభమై లాభాలు వచ్చే దశలో రామయపట్నం పోర్టును 50 సంవత్సరాల పాటు ప్రైవేట్ సంస్థకు అప్పగించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న దుర్మార్గమైందని, జిల్లా అభివృద్ధికి దోహదపడకపోగా మరింత నష్టకరమైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రైవేటు సంస్థకు రామాయపట్నం పోర్టు నిర్వహణ బాధ్యతలు అప్పగించినందువలన పోర్టులో పనిచేసే కార్మికులకు, ఉద్యోగులకు ఉద్యోగ భద్రత ఉండదు. స్థానికులకు ఉద్యోగ అవకాశాలు ఉండవు అని ఆవేదన వ్యక్తం చేశారు. చేవూరు దగ్గర ఏర్పాటుచేసిన ఇండోసోల్ ల్ కంపెనీలో ఇప్పటికే 3000 వేల మంది కార్మికులు పనిచేస్తున్నారు. స్థానికులు 300 మంది కూడా ఉపాధి దొరకలేదని అన్నారు. అలాగే నిర్వాసిత గ్రామాలను గుర్తించడంలో కూడా ప్రభుత్వం విఫలమైందని రామాయపట్నం, పల్లెపాలెం దగ్గర సముద్రం కోతకు గురై ముంపు ఏర్పడిందన్నారు. అందువల్ల రామాయపట్నం, పల్లెపాలెంను నిర్వాసిత గ్రామంగా గుర్తించాలి. ఆర్ఆర్ ప్యాకేజీ అమలు చేయాలని, స్థానికులకు ఉపాధి 75% అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. రహదారి నిర్మాణంలో పొలాలు కోల్పోయిన చేవూరు దళితులకు నష్టపరిహారం వెంటనే ఇవ్వాలని కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఐయఫ్‌టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్ మోహన్, అఖిలభారత రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు టి కృష్ణయ్య, రాగి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎంపీటీసీ పద్మావతికి ఘన నివాళి



(షణ్ముఖ వెలుగు, చినగంజాం, అక్టోబర్ 15)

మాజీ ఎంపీటీసీ నున్న పద్మావతి దశదిన కర్మకు చిన్నగంజాం తాసిల్దారు జివిగుంట ప్రభాకర్ రావు, ఎంపీడీవో కే ధనలక్ష్మి, విశ్రాంత మున్సిపల్ కమిషనర్ టిఎస్ఆర్ ఆంజనేయులు, మాజీ తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు పొద వీరయ్య చౌదరి, మాజీ జడ్పిటిసి యార్లగడ్డ లక్ష్మి, టిడిపి చిన్నగంజాం మండల అధ్యక్షుడు నరహరి శ్రీనివాసరావు, విశ్రాంత సెంట్రల్ ఎక్సైజ్ డిపార్ట్మెంట్ సూపర్నెండెంట్ మేడికొండ సూరిబాబు, విశ్రాంత మండల విద్యాశాఖ అధికారి అజయ్ బాబు, డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శులు దాసరి సుధీర్ కుమార్, సునీత, తదితరులు నివాళులర్పించారు.

ఎంపికి జన్మదిన శుభాకాంక్షలు







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 15)

ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి పుట్టినరోజు సందర్భంగా కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఒంగోలులోని ఎంపీ కార్యాలయంలో కలిసి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వలేటివారిపాలెం మండల టిడిపి అధ్యక్షుడు మాదాల లక్ష్మీనరసింహం, క్లస్టర్ ఇంచార్జ్ కాకుమాని హర్ష, పార్టీ నాయకులు కోరుకొండ అంజిబాబు, మూసా, లింగాబత్తిన మాల్యాద్రి, తదితరులు ఎంపీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

చిన్నారులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే ఇంటూరి





(షణ్ముఖ వెలుగు, కందుకూరు, అక్టోబర్ 15)

వలేటివారిపాలెం మండలం శాఖవరం గ్రామానికి చెందిన వడ్లమూడి రాంబాబు, మాలతి దంపతుల కుమారుడు వెంకట రేవంత్, విష్ణేష్ పంచెకట్టు వేడుకలు గురువారం కందుకూరులోని తిరుమల ఫంక్షన్ హాలులో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీ నరసింహం, జనిగర్ల నాగరాజు, పార్టీ నాయకులు నార్నే రోశయ్య, వంకాయలపాటి మాల్యాద్రి, కాకుమాని హర్ష, సోంపల్లి మనోహర్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

కలల్ని కనండి.. వాటిని సాకారం చేసుకోండి

యువతకు కలాం జీవితం స్ఫూర్తిదాయకం
జయంతి సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు



(షణ్ముఖ వెలుగు, పర్చూరు, అక్టోబర్ 15)

భారతదేశాన్ని అగ్రరాజ్యాల సరసన నిలపాలని కలలుగన్న మహనీయుడు, యువతలో ఆత్మవిశ్వాసాన్ని నింపిన ప్రజ్ఞాశాలి, మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం అని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. గురువారం పర్చూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కలాం జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆయన సేవలను స్మరించుకుంటూ, దేశాభివృద్ధికి ఆయన అందించిన మార్గదర్శకత్వాన్ని యువత ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. సాధారణ కుటుంబంలో జన్మించిన అబ్దుల్ కలాం అసాధారణ ప్రతిభతో దేశ అత్యున్నత పదవిని అధిరోహించడం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని ఏలూరి పేర్కొన్నారు. క్రమశిక్షణ, కఠోర శ్రమ, నిరంతర అధ్యయనం, దేశం పట్ల అంకితభావం ఉంటే సామాన్యులు సైతం అసాధారణ విజయాలను సాధించగలరని కలాం జీవితం నిరూపించిందన్నారు.

విజ్ఞానమే దేశ ప్రగతికి పునాది

భారత అంతరిక్ష, క్షిపణి రంగాల అభివృద్ధిలో కలాం చేసిన కృషి చిరస్మరణీయమని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. శాస్త్రవేత్తగా దేశ రక్షణ సామర్థ్యాన్ని బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషించిన ఆయన రాష్ట్రపతిగా ప్రజలకు, ముఖ్యంగా విద్యార్థులు, యువతకు మరింత చేరువయ్యారని గుర్తుచేశారు. పదవులు అలంకారప్రాయాలు కావని, ప్రజలకు సేవ చేయడానికి వాటిని వినియోగించాలనే సందేశాన్ని తన జీవితం ద్వారా చాటిచెప్పారని కొనియాడారు.


యువతే నవభారత నిర్మాణ శక్తి

యువతలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి, వారిని లక్ష్యసాధన దిశగా నడిపించడమే కలాంకు నిజమైన నివాళి అని ఏలూరి అభిప్రాయపడ్డారు. విద్యార్థులు పెద్ద లక్ష్యాలను నిర్దేశించుకోవాలని, వైఫల్యాలకు కుంగిపోకుండా వాటి నుంచి పాఠాలు నేర్చుకుంటూ ముందుకు సాగాలని సూచించారు. విజ్ఞానశాస్త్రం, సాంకేతికత, వ్యవసాయం, విద్య, పరిశోధన వంటి రంగాల్లో యువత నూతన ఆవిష్కరణలతో దేశ ప్రగతికి తోడ్పడాలని పిలుపునిచ్చారు.

దేశం కోసం కలలు కనాలి..
సమాజం కోసం పనిచేయాలి

వ్యక్తిగత విజయంతో పాటు సమాజానికి ఉపయోగపడే లక్ష్యాలను నిర్దేశించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. పేదరికం, నిరక్షరాస్యత, సామాజిక అసమానతలను అధిగమించి అభివృద్ధి చెందిన భారతదేశాన్ని నిర్మించాలన్న కలాం ఆకాంక్షలను సాకారం చేయడానికి ప్రతి పౌరుడు తన వంతు కృషి చేయాలన్నారు. నిరాడంబరత, నిబద్ధత, దేశభక్తి, మానవతా విలువలకు ప్రతిరూపంగా నిలిచిన అబ్దుల్ కలాం జీవితం తరతరాలకు మార్గదర్శకమని పేర్కొంటూ.. ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టడమే జయంతి సందర్భంగా మనం సమర్పించే నిజమైన నివాళి అని ఎమ్మెల్యే ఏలూరి సందేశమిచ్చారు.

చేతులు పరిశుభ్రతతో అంటువ్యాధులకు చెక్
డాక్టర్ దాసరి చంద్రశేఖర్ పిలుపు



(షణ్ముఖ వెలుగు, పర్చూరు, అక్టోబర్ 15)

ప్రపంచ చేతి పరిశుభ్రత దినోత్సవం సందర్భంగా గురువారం ఉదయం ఉప్పుటూరు పంచాయతీ కార్యాలయం వద్ద ప్రభుత్వ హోమియో వైద్యులు డాక్టర్ దాసరి చంద్రశేఖర్ హ్యాండ్ వాష్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ దాసరి చంద్రశేఖర్ మాట్లాడుతూ హ్యాండ్ వాష్ చేయడం ద్వారా సుమారు 50% అంటువ్యాధులను నివారించవచ్చునని, సమాజంలో వ్యాపించే అనేక అంటువ్యాధులకు చేతుల అపరిశుభ్రతే ప్రధాన కారణమన్నారు. బ్యాక్టీరియా, వైరస్, ప్రోటోజోవా, ఫంగస్ వంటి ప్రమాదకర సూక్ష్మజీవులు చేతుల ద్వారా ఒకరి నుంచి మరొకరికి వేగంగా వ్యాపిస్తాయని హెచ్చరించారు. ముఖ్యంగా భోజనం చేయడానికి ముందు, మల మూత్ర విసర్జనల అనంతరం ప్రతి ఒక్కరూ సబ్బు లేదా హ్యాండ్ వాష్‌తో ఏడు దశల శాస్త్రీయ పద్ధతిలో చేతులను శుభ్రం చేసుకోవాలని, చిన్నప్పటి నుంచే పిల్లలకు ఈ అలవాటును నేర్పించడం ద్వారా వారిని తరచూ వచ్చే సీజనల్ వ్యాధుల నుంచి కాపాడుకోవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సేవకురాలు కే. నాగరాజా, గ్రామ పెద్దలు మువ్వ ఆంజనేయులు, పాలేరు శ్రీనివాసరావు, ఆసుపత్రి రోగులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజారోగ్య సూచన చేతులు కడుక్కోవాల్సిన 'ఏడు దశల' పద్ధతి...
అరచేతులు రెండూ రుద్దడం. చేతుల వెనుక భాగాన్ని శుభ్రం చేయడం. వేళ్ల మధ్య ఖాళీలను రుద్దడం. వేళ్ల వెనుక భాగాన్ని, గోళ్లను రుద్దడం. బొటనవేళ్లను తిప్పుతూ శుభ్రం చేయడం. గోళ్ల చివర్లను అరచేతిలో రుద్దడం. మణికట్టు వరకు శుభ్రం చేసుకుని మంచి నీటితో కడగడం.

ఏపీజే అబ్దుల్ కలాంకు ఘన నివాళులు



(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, అక్టోబర్ 15)

భారతరత్న, మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతిని పురస్కరించుకుని గురువారం మండలంలోని ముస్లిం పేట నందు ముస్లిం యవత అధ్వర్యంలో కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా దేశాభివృద్ధికి, సమాజానికి కలాం అందించిన అసమాన సేవలను వారు స్మరించుకున్నారు. ఎంఐఎం మండల అధ్యక్షుడు పఠాన్ సుభాని ఖాన్ మాట్లాడుతూ ఆయన ఒక అరుదైన వ్యక్తిత్వమని, భారత అణు, సాంకేతిక రంగాలకు సరికొత్త దిశానిర్దేశం చేసిన దార్శనికుడని కొనియాడారు. కలాం జయంతి సందర్భంగా ఆ మహనీయుడి సేవలను ప్రతి ఒక్కరూ గుర్తించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎం మండల అధ్యక్షుడు పఠాన్ సుభాని ఖాన్, మైనార్టీ టౌన్ ప్రెసిడెంట్ షేక్ ఈసుబ్, మాజీ కో ఆప్షన్ నెంబర్ మహమ్మద్ షా, మండల ముస్లిం మైనార్టీ అధ్యక్షుడు పఠాన్ బాబు, ముస్లిం వెల్ఫేర్ అధ్యక్షుడు షాకీర్, గిల్లి లక్ష్మణ్, డీలర్ సుభాని, షేక్ అన్వర్, షేక్ సుల్తాన్, షేక్ జిలాని, షేక్ కరిముల్లా, షేక్ బాజీ, షేక్ సుభాని, షేక్ సైదా, షేక్ అన్సర్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం 96వ జయంతి ఉత్సవాలు



(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, అక్టోబర్ 15)

శ్రీ రామకృష్ణ సేవా సమితి మాచర్ల వారి ఆధ్వర్యంలో గొప్ప త్యాగశీలి, దేశభక్తుడు, నిరాడంబరుడు, మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం 96వ జయంతి ఉత్సవాలు స్వామి వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ మాచర్ల వారీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్వామి వివేకానంద సేవా ఆశ్రమంలో ఘనంగా నిర్వహించినట్లు శ్రీ రామకృష్ణ సేవాసమితి అధ్యక్షులు మరియు పల్నాడు జిల్లా దిశ కమిటీ మెంబర్ మెట్టు గోవిందరెడ్డి తెలిపారు. గురువారం డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా ముందుగా స్వామి వివేకానంద సేవాశ్రమంలో ఉన్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం విగ్రహానికి మెట్టు గోవిందరెడ్డి తమ సభ్యులతో కలసి పూలమాల చేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మెట్టు గోవిందరెడ్డి మాట్లాడుతూ నిరుపేద కుటుంబంలో పుట్టి చదువుల కోసం చిన్నతనంలో పేపర్ వేసి రాష్ట్రపతి పదవి వరకు ఎదగటం ఆయన కృషి, పట్టుదలకు, దేశభక్తికి ,త్యాగశీలికి, నిజాయితీకి నిదర్శనం అని కొనియాడారు. కలలు కనండి ఆ కలలను సహకారం చేసుకోండి అని ఆయన యువతకిచ్చిన సందేశాన్ని యువత ఈరోజు ఆచరించి భారతదేశ అభివృద్ధికి కృషి చేస్తుందని తెలిపారు. ఆయన సైంటిస్టుగా,మిస్సైల్ మెన్ గా, రాష్ట్రపతిగా భారతదేశానికి చేసిన సేవలను ప్రభుత్వము గుర్తించి పద్మభూషణ, పద్మ విభూషణ మరియు భారతరత్న అవార్డులను ప్రకటించడం చాలా గర్వకారణం అని కొనియాడారు. విద్యార్థులు అంటే ఆయనకి అమితమైన ప్రేమని భారత దేశ భవిష్యత్తే విద్యార్థులని ఎక్కడికి వెళ్ళినా కానీ ఆయన విద్యార్థులతోనే మాట్లాడే వారని తెలిపారు. ఆయన రాష్ట్రపతిగా ఉన్నప్పుడు కూడా విద్యార్థుల నుంచి కొన్ని వేల లెటర్లు వచ్చేవని ఆయన కొంత సమయం కేటాయించి ఆ లెటర్లకు పరిష్కారంగా మరల వారికి సమాధానం పంపే వారిని గుర్తు చేశారు. ఆయన ఎక్కడ ప్రసంగించినా కూడా 2030 కల్లా భారతదేశం అభివృద్ధి చెందిన దేశం గా తయారు కావాలని దేశమంటే భారతదేశం పౌరులు అంటే భారతీయ పౌరులు అనిపించే విధంగా మీ ప్రవర్తన ఉండాలని ఆయన ప్రసంగాలు చెప్పేవారు.ఈ సందర్భంగా మాచర్ల స్వామి వివేకానంద సేవాశ్రమం పక్కన ఉన్నటువంటి యాచక వృత్తి చేసుకుని జీవనం సాగించే మహిళలకు చీరలు మరియు స్వీట్స్ పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో శ్రీ రామకృష్ణ సేవా సమితి సభ్యులు ఎం పాపిరెడ్డి, పి హరిబాబు, ఉప్పుతోళ్ల వెంకటనారాయణ, ఆర్టీసీ రాయప్ప, ఎర్రబాతుల నాగ శంకర్‌రెడ్డి, ఇందిరాదేవి, సుందరమ్మ, స్వరాజ్యం, శ్రీనివాసరావు, చిన్నారులు, తదితరులు పాల్గొన్నారు.

అపార్ట్మెంట్లో అంటరానితనం

ఎస్సీ, ఎస్టీ కేసు విచారణ జరిపిన కందుకూరు డిఎస్పీ కమ్మని కుల దురహంకారాలను అరెస్టు చేయాలి
దళిత నేత నీలం డిమాండ్





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 15)

జిల్లా కేంద్రమైన ఒంగోలులో అపార్ట్మెంట్లో అంటరానితనం పాటించిన కమ్మని కుల దురహంకారుల పై నమోదైన ఎస్సీ ఎస్టీ కేసును కందుకూరు డిఎస్పి సుబ్రహ్మణ్యం ఎట్టకేలకు ఐదు నెలల తర్వాత గురువారం విచారణ జరిపారు. ఈ సందర్భంగా దళిత హక్కుల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు నీలం నాగేంద్రరావు మాట్లాడుతూ ఒంగోలు మంగమూరు రోడ్ లోని ఎమ్మెస్సార్ అపార్ట్మెంట్ వద్ద కందుకూరు డిఎస్పి సుబ్రహ్మణ్యం ను కలిసి అపార్ట్మెంట్లో అంటరానితనం కేసు గురించి వివరించారు. పెయ్యల చిన్న తిరుపతి స్వామి అను ఎస్సీ మాల కులస్తుడు మంగమూరు రోడ్ లోని ప్రగతి నగర్ ఎంఎస్ఆర్ అపార్ట్మెంట్లో ఫ్లాట్ నెంబర్ 6002ను కమ్మ కులానికి చెందిన శివరాం ప్రసాద్ అనువారి వద్ద 49 లక్షలు కొనుగోలు చేశారన్నారు. ఫ్లాట్ రిపేర్ చేయించుటకు ఈ సంవత్సరం ఫిబ్రవరి 16వ తేదీన వెళ్ళగా పక్కన 601లో నివసించే కమ్మ కులానికి చెందిన సత్యవతి, గద్దం శైలజ, సీతామాలక్ష్మి అనువారు మాల, మాదిగ వాళ్లు అపార్ట్మెంట్లో ఉండటానికి వీల్లేదని కమ్మవారు మాత్రమే మా అపార్ట్మెంట్లో ఉండాలని తిరుపతి స్వామిని బెదిరించారన్నారు. అలాగే ఫ్లాట్ రిపేర్ చేస్తున్న ముత్తనంజయ, కరెంటు పని చేసే దేవరపల్లి గోపి, రంజిత్, కార్పెంటర్ పనిచేసే దేవరపల్లి ఆంజనేయులు, దామవరపు నాగసాయి అను వారిని కూడా కులం పేరుతో తిట్టి బెదిరించారన్నారు. అలాగే వాళ్ళ బంధువైన నడిపినేని ప్రతాప్, పువ్వాడ ఉషారాణి అను వారు కూడా ఫ్లాట్ అమ్మిన శివరాం ప్రసాద్‌కు ఫోన్ చేసి మాల మాదిగ వాళ్లకి ఫ్లాట్ అమ్ముతావా అంటూ బెదిరించారన్నారు. తరువాత ఈ క్రమంలో మే నెల 10వ తేదీన తిరుపతి స్వామి భార్యను కూడా మీరు ఖాళీ చేసి వెళ్లకపోతే పెట్రోల్ పోసి తగలబెడతామంటూ బెదిరించారన్నారు. తమ అపార్ట్మెంట్లో సాటి మనుషుల పట్ల కమ్మని కులహంకారం పై బ్రాహ్మణ, బిసి కులానికి చెందిన మహిళలు అందరూ మనుషులే కదా వాళ్లు అపార్ట్మెంట్ కొనుక్కొని ఉంటుంటే మీరు ఇలా చేయడం సరికాదన్నందుకు వాళ్లని కూడా తిట్టి బెదిరించారు. ఈ క్రమంలో ఫిబ్రవరి నుండి తాలూకా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా తాలూకా సిఐ జై కృష్ణ కేసు రిజిస్టర్ చేయకుండా మొదటిసారి విచారణ జరపమని అప్పటి తాలూకా ఎస్ఐ చౌడయ్యను అపార్ట్మెంటుకు పంపించగా దేశం కమ్మని మహిళలు ఎస్ఐ చౌడయ్య పై కూడా దౌర్జన్యం చేశారన్నారు. మరలా రెచ్చిపోయిన మహిళలు అరకాచానికి అడ్డు లేకపోవడంతో మరలా తాలుక సీఐ మహిళా ఎస్ఐ ఫాతిమాను సద్దు చెప్పాలని పంపించిన అధికార తెలుగుదేశం పార్టీ అండతో మహిళా ఎస్ఐ పై కూడా మరింత దౌర్జన్యం చేశారన్నారు. మరలా అప్పటికి కేసు కట్టని తాలుక సీఐ విజయ్ కృష్ణ తాను స్వయంగా అపార్ట్మెంట్కు వెళ్లి చట్ట ప్రకారం కేసు కట్టాల్సి వస్తుందని చెప్పినా వారు వినలేదన్నారు. తాలుక సీఐ విజయ్ కృష్ణ కూడా కులాభిమానంతో కేసు కట్టకుండానే విఆర్‌కి వెళ్లారన్నారు. అంతటా తాము ఒంగోలు తాలూకా పోలీస్ స్టేషన్ ముందు అపార్ట్మెంట్లో అంటరానితనం కమ్మని కులహంకారం అగ్రకుల అరాచకులను అరెస్ట్ చేయాలంటూ నిరసన కార్యక్రమం నిర్వహించగా తప్పని పరిస్థితిల్లో జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ ఆదేశాల మేరకు ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు అయిందన్నారు.

మొదట ఎస్పీ ఒంగోలు డిఎస్పీ రాయిపాటి శ్రీనివాస్‌రావు కి ఈ కేసు అప్పగించారు. తాము మరలా ఎస్పీని కలిసి ఎస్సీ, ఎస్టీ కేసులు సాక్షాలు చెప్పిన ఫాల్స్ గా రిఫర్ చేస్తున్న ఒంగోలు డిఎస్పిని ఈ కేసు నుండి మార్చి వేరే డిఎస్పికి ఇవ్వాలని ఫిర్యాదు చేశామన్నారు. అంతట మరలా ప్రకాశం ఎస్పీ జులై 17వ తేదీన ఎస్సీ, ఎస్టీ కేసును కందుకూరు డిఎస్పి సుబ్రహ్మణ్యం ను విచారణ అధికార అధికారిగా నియమించామన్నారు. ఎస్సీ, ఎస్టీ కేసు నమోదైన రెండు నెలల్లో విచారణ పూర్తి చేయవలసి ఉండగా కందుకూరు డిఎస్పి ని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల ఆఫీస్ వారు విచారణకు రాకుండా అధికారంతో ఆపారన్నారు. మరలా తాము జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజుకు కందుకూరు డిఎస్పీ ని కూడా ఈ కేసు నుంచి తప్పించి దర్శి డిఎస్పీని విచారణ అధికారిగా నియమించాలని డిమాండ్ చేశామన్నారు.

అంతట మరలా ప్రకాశం జిల్లా ఎస్పీ కందుకూరు డిఎస్పికి అపార్ట్మెంటులో అంటరానితనం కేసు అలసత్వం పై మెమో జారీ చేశారన్నారు. ఎట్టకేలకు కేసు నమోదు అయిన మూడు నెలల తర్వాత సివిల్ డ్రెస్‌లో కందుకూరు డిఎస్పి సుబ్రహ్మణ్యం ఒంగోలు మంగమూరు డొంక ప్రగతినగర్‌లో ఎమ్మెస్సార్ పార్టీ అపార్ట్మెంట్లో దళితనేత నీలం నాగేంద్రరావు సమక్షంలో సాక్షులను విచారించారు. విచారణ త్వరగా పూర్తిచేసి దేశం కమ్మని అగ్రకుల దురహంకారులను అరెస్టు చేయాలని కందుకూరు డిఎస్పి సుబ్రహ్మణ్యంని దళిత నేత నీలం నాగేందర్రావు డిమాండ్ చేశారు. ఈ విచారణలో మాదిగ పరిరక్షణ సమితి నాయకులు పట్రా బంగారం, మాల సంఘ నాయకులు కాకుమాని రవి, కరుణాకర్, తదితరులు ఉన్నారు.

అబ్దుల్ కలాంకు నివాళులు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 15)

భారతదేశ 11వ రాష్ట్రపతి, భారత క్షిపని పితామహుడు అయిన డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా జిల్లా కలెక్టర్ పి రాజబాబు, జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజుతో కలిసి కలెక్టర్ కార్యాలయంలోని విసి హాలులో గురువారం డాక్టర్ అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కందుకూరు సబ్ కలెక్టర్ హిమవంశి, జిల్లా రెవెన్యూ అధికారి వెంకటరమణ, జిల్లా మైనారిటీ వెల్ఫేర్ అధికారి రజిని కుమారి, తదితరులు పాల్గొన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

షణ్ముఖ వెలుగు
ePaper
www.shanmukhavelugu.com

ప్రశాంత ఎన్నికల నిర్వహణకు పటిష్ట భద్రత

అద్దంకి మున్సిపల్ పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు







(షణ్ముఖ వెలుగు, అద్దంకి, అక్టోబర్ 15)

మున్సిపల్ ఎన్నికలను స్వేచ్ఛగా, శాంతియుతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు ప్రకాశం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని సూచించారు. గురువారం అద్దంకి మున్సిపాలిటీ పరిధిలోని కట్టకిందపాలెం పాఠశాల, ఎన్టీఆర్ నగర్ పాఠశాల, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను, చెక్‌పోస్టును ఎస్పీ పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో భద్రత, ఓటర్లకు మౌలిక సదుపాయాలు, ట్రాఫిక్ నియంత్రణ, స్ట్రాంగ్‌రూమ్‌ల భద్రతపై అధికారులతో సమీక్షించారు. అద్దంకి మున్సిపాలిటీలో 32 వార్డులు, 22 పోలింగ్ లొకేషన్లు, 49 పోలింగ్ స్టేషన్లు ఉండగా, 31 వేల మందికి పైగా ఓటర్లు ఉన్నట్లు ఎస్పీ తెలిపారు. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన నేపథ్యంలో ఒంగోలు, అద్దంకి, చీమకుర్తి, దర్శి ప్రాంతాల్లో చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి నగదు, అక్రమ మద్యం, నిషేధిత వస్తువుల రవాణాపై తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. రౌడీషీటర్లు, సమస్యలు సృష్టించే వ్యక్తుల్లో 85 శాతం మందిని ముందస్తుగా బైండోవర్ చేసినట్లు వెల్లడించారు. ఓటర్లను ప్రలోభపెట్టేందుకు నగదు, మద్యం, బహుమతులు పంపిణీ చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు, నిరాధార వార్తలు, రెచ్చగొట్టే పోస్టులు చేయవద్దన్నారు. సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని, ఓటర్లు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా పోలీసు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళికి లోబడి రాజకీయ పార్టీలు, అభ్యర్థులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఎన్. యుగంధర్‌బాబు, దర్శి డీఎస్పీ బాలమురళీకృష్ణ, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు, అద్దంకి సీఐ సుబ్బరాజు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

మున్సిపల్ ఎన్నికల స్ట్రాంగ్ రూమ్‌లు, ఓట్ల లెక్కింపు కేంద్రాల పరిశీలన

భద్రతా ఏర్పాట్ల పై అధికారులకు జాయింట్ కలెక్టర్ డాక్టర్ నిధి మీనా సూచనలు





(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, కడప, అక్టోబర్ 15)

మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా కడపలోని మౌలానా ఆజాద్ జాతీయ ఉర్దూ విశ్వవిద్యాలయం పాలిటెక్నిక్‌లో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌లు, ఓట్ల లెక్కింపు కేంద్రాలను గురువారం జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ నిధి మీనా పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన మూడు స్ట్రాంగ్ రూమ్‌లు, మూడు ఓట్ల లెక్కింపు కేంద్రాలను పరిశీలించి, ఎన్నికల సామగ్రి భద్రత, కేంద్రాల వద్ద చేపట్టిన భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియ ఎలాంటి ఇబ్బందులు లేకుండా సజావుగా జరిగేలా అవసరమైన అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ పరిశీలనలో జేసీతో పాటు కడప నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ రాకేష్ చంద్రం, కడప డీఎస్పీ టి భవానీ పాల్గొని భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. ఎన్నికల నిర్వహణలో అప్రమత్తంగా వ్యవహరిస్తూ, నిబంధనల ప్రకారం అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులు సూచించారు.

మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో పోలీస్ చెక్‌పోస్ట్‌ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ





(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, అక్టోబర్ 15)

మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు, అక్రమ రవాణా నివారణ, శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా మార్కాపురం జిల్లా ఎస్పీ పంకజ్ కుమార్ మీనా గురువారం గిద్దలూరు–తాటిచెర్ల మోటు రహదారిలో పద్మావతి నగర్ సమీపంలోని కొత్తపట్నం రెస్టారెంట్ దగ్గర హైవే పై ఏర్పాటు చేసిన పోలీస్ చెక్‌పోస్ట్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా చెక్‌పోస్ట్‌లో విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బందికి వాహనాల తనిఖీలను నిర్దేశిత విధివిధానాలు, చట్టపరమైన నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని ఎస్పీ సూచించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలకు సంబంధించిన అంశాలు లేదా ఎన్నికల ప్రక్రియను ప్రభావితం చేసే అనుమానాస్పద కార్యకలాపాలు గుర్తించిన పక్షంలో, సంబంధిత వివరాలను నమోదు చేసి, నిబంధనల ప్రకారం తక్షణమే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలని ఆదేశించారు. ఎన్నికల విధుల్లో అప్రమత్తత, నిష్పక్షపాత వైఖరి, పారదర్శకత పాటిస్తూ, ఎన్నికల సంఘం మార్గదర్శకాలు మరియు అమల్లో ఉన్న చట్టాలకు అనుగుణంగా విధులు నిర్వర్తించాలని సిబ్బందికి స్పష్టం చేశారు. ఈ తనిఖీలో ఓఎస్‌డి (అడ్మిన్) నవజ్యోతి మిశ్రా, మార్కాపురం డీఎస్పీ నిమ్మగడ్డ సత్యనారాయణ, గిద్దలూరు రూరల్ సిఐ సురేష్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

మున్సిపల్ ఎన్నికలకు పటిష్ట భద్రతా చర్యలు చేపట్టాలి

జిల్లా కలెక్టర్ పి రాజాబాబు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 15)

మున్సిపల్ ఎన్నికలకు పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి రాజాబాబు తెలిపారు. మున్సిపల్ ఎన్నికలకు సంబంధించిన స్ట్రాంగ్ రూమ్స్, కౌంటింగ్ సెంటర్, రిసెప్షన్, డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ల ఏర్పాటు కొరకు నగరంలోని క్విస్ ఇంజినీరింగ్ కళాశాల, రైజ్ ఇంజినీరింగ్ కళాశాల భవన సముదాయాలను జిల్లా కలెక్టర్, ఎస్పీలు కలిసి గురువారం పరిశీలించారు. పురపాలక సంఘాల ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని కలెక్టర్ చెప్పారు. జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలకు సంబంధించిన స్ట్రాంగ్ రూమ్స్ ను జిల్లా కేంద్రమైన ఒంగోలు నగరంలోనే ఏర్పాటు చేయాలన్నారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను అనుసరించి రిసెప్షన్ సెంటర్, డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లు ఉండాలన్నారు. అదే మాదిరిగా స్ట్రాంగ్ రూమ్స్, కౌంటింగ్ సెంటర్లు ఎన్నికల కమిషన్ సూచించినట్లుగానే ఏర్పాటు చేయాలన్నారు. నిబంధనలు పక్కాగా పాటించాలని పలు సూచనలు చేశారు. పటిష్టమైన భద్రత మధ్య స్ట్రాంగ్ రూమ్స్, కౌంటింగ్ సెంటర్లో ఉండేలా ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. ఎక్కడ ఎలాంటి సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు తూచాతప్పకుండా పాటించాలని అధికారులకు సూచించారు. ఆయన వెంట జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు, డిఆర్ఓ పి వెంకటరమణ, జడ్పీ సీఈవో చిరంజీవి, ఒంగోలు నగర పాలక సంస్థ కమిషనర్ వెంకట కృష్ణయ్య, మున్సిపాలిటీల కమిషనర్లు, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు సీహెచ్ శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.







ఎన్నికల ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి

మున్సిపల్ కమిషనర్ పి శ్రీధర్



(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, అక్టోబర్ 15)

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ వెలువడిన నేపథ్యంలో ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బంది సమర్థవంతంగా పనిచేస్తూ, ఎన్నికల ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని, విధుల్లో అశ్రద్ధ, అజాగ్రత్తకు ఏమాత్రం తావివ్వకూడదని అసిస్టెంట్ ఎలక్షన్ అథారిటీ, కనిగిరి మునిసిపల్ కమీషనర్ పి శ్రీధర్ స్పష్టం చేశారు. గురువారం పురపాలక సంఘ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారులు, మున్సిపల్ సిబ్బందికి శిక్షణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ శ్రీధర్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణకు సంబంధించి వార్డుల పునర్విభజన, పోలింగ్ కేంద్రాల గుర్తింపు, మరమ్మతులు, రిజర్వేషన్లు, కౌంటింగ్ కేంద్రం ఏర్పాటు తదితర ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. కనిగిరి పురపాలక సంఘం పరిధిలో 32 వార్డులు ఉండగా, మొత్తం 34,415 మంది ఓటర్లు ఉన్నారని పేర్కొన్నారు. వీరిలో 16,900 మంది పురుషులు, 17,503 మంది మహిళలు, 12 మంది ట్రాన్స్‌జెండర్ ఓటర్లు ఉన్నారని వివరించారు. ప్రతి నాలుగు వార్డులకు ఒక ఎలక్షన్ ఆఫీసర్ లను నియమించి, ప్రత్యేక కార్యాలయాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. చైర్మన్, కౌన్సిలర్ పదవులకు పోటీ చేసే అభ్యర్థులకు కనీస వయస్సు 21 ఏళ్లు ఉండాలని పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియను చిత్రీకరించేందుకు వీడియో గ్రాఫర్లను నియమిస్తున్నట్లు, ఎన్నికల సామగ్రిని సిద్ధం చేసినట్లు తెలిపారు. రిటర్నింగ్ అధికారులు తమ లాగిన్‌ల ద్వారా సంబంధిత అధికారిక వెబ్‌సైట్‌లో ప్రతిరోజూ నివేదికలను సమర్పించాలని ఆదేశించారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించిన హ్యాండ్‌బుక్‌లను పూర్తిగా చదివి, నిబంధనలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల్లో మరమ్మతు పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని, సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. చైర్మన్, కౌన్సిలర్ అభ్యర్థులకు సంబంధించిన బ్యాలెట్ పత్రాలను ఓటర్లు ఒకే బ్యాలెట్ బాక్స్‌లో వేయాల్సి ఉంటుందని వివరించారు. పోలింగ్ అనంతరం ప్రత్యేక బందోబస్తు మధ్య బ్యాలెట్ బాక్సులను తరలించేందుకు ప్రత్యేక వాహనాలను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. స్థానిక ఎన్నికల గురించి వివిధ రాజకీయ పార్టీల నాయకులతో గురువారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులకు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఎన్నికల ఖర్చు పరిమితులను తప్పనిసరిగా పాటించాలని కమీషనర్ సూచించారు. చైర్మన్ అభ్యర్థి గరిష్ఠంగా రూ.20 లక్షలు, కౌన్సిలర్ అభ్యర్థి రూ.7.50 లక్షల వరకు ఖర్చు చేయవచ్చని తెలిపారు. నామినేషన్ దరఖాస్తు కొరకు ఓసి అభ్యర్థులు రూ.3,000, ఎస్టి, ఎస్సి, బిసి అభ్యర్థులు రూ.1500 చెల్లించాలని తెలిపారు. ఈ సమావేశంలో ఎలక్షన్ అధికారులు, మునిసిపల్ సిబ్బంది, వివిధ రాజకీయ పార్టీల ఇంచార్జ్‌లు, తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన జాయింట్ కలెక్టర్







(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, అక్టోబర్ 15)

స్థానిక ఎన్నికల నేపథ్యంలో మాచర్ల నియోజకవర్గంలో పలు పోలింగ్ కేంద్రాలను జాయింట్ కలెక్టర్ సంజన శ్రీహర్ష గురువారం పరిశీలించారు. మాచర్ల నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూములు రిసెప్షన్ కేంద్రాలను ఆమె తనిఖీ చేశారు. స్ట్రాంగ్ రూమ్ రిసెప్షన్ కౌంటింగ్ కేంద్రాల వద్ద భద్రత ఏర్పాట్లు, సీసీ కెమెరాలు, అగ్నిమాపక పరికరాలు, త్రాగునీరు, విద్యుత్ సౌకర్యాలను గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ స్ట్రాంగ్ రూములకు 24 గంటల పాటు పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ సామగ్రి పంపిణీ, స్వీకరణ ప్రక్రియలో ఎలాంటి అవకతవకలు జరగకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలన్నారు. జాయింట్ కలెక్టర్‌తో పాటు ఆర్టీవో మురళీకృష్ణ, గ్రబ్రు నాయక్, నియోజకవర్గంలోని అన్ని మండల తాసిల్దార్లు, ఎంపీడీవోలు, కార్యదర్శులు ఉన్నారు.

పిన్నెల్లి ఆధ్వర్యంలో ఐడి కార్డుల పంపిణీ





(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, అక్టోబర్ 15)

మాచర్ల పట్టణం వై.యస్.ఆర్ సీపీ కార్యాలయంలో నందు 23వ వార్డుకు చెందిన వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఐడీ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని పల్నాడు జిల్లా వై.యస్.ఆర్ సీపీ అధ్యక్షులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందని ఆయన అన్నారు, పార్టీ బలోపేతానికి నాయకులు కార్యకర్తల మధ్య సమన్వయం ఉండాలని క్షేత్రస్థాయిలో పార్టీ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లే దిశగా అడుగులు వేయాలని కార్యకర్తలకు నాయకులకు ఆయన దిశా నిర్దేశం చేశారు ఈ కార్యక్రమంలో పలువురు వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.